ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

B01530

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 187

గురువారం 10-10-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

నువ్వనకు ప్రసిద్ధిగాంచినది
అమిత
M. SUBHAN SETTY & SONS
GP

రాజీనామా ఇచ్చే మంత్రుల 2-వజాబితా వుండదు; నెహ్రూ ప్రకటన

పార్లమెంట్ సమావేశమయ్యేలోగా కేంద్రమంత్రివర్గంలో స్వల్ప మార్పులు

కామరాజ్ పథకం అమలుపట్ల తృప్తి: అసంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 :

కామరాజ్ పథకం క్రింద రాజీనామాలు ఇచ్చే మంత్రుల రెండవ జాబితా ప్రకటించే ప్రసక్తేలేదని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరులగోష్ఠిలో విశదంచేశారు.

ప్రస్తుతం తాత్కాలికంగా అమలులో వున్న ఏర్పాట్లకు తుదిరూప మిచ్చేటప్పుడు కేంద్రంలో కొన్ని స్వల్పమైన మార్పులు మాత్రం జరుగగలవని కూడా అన్నారు. ఈసారి పార్లమెంటు సమావేశం జరిగేలోగా ఈ మార్పులు అమలులోకి రాగలవని ప్రధాని సూచించారు.

"కామరాజ్ పథకప్రకటనానంతర పరిణామాలు మీకు సంతృప్తికరంగా వున్నవా?" అని ప్రశ్నించగా ప్రధాని సమాధానమిస్తూ, చాలా వాటి విషయంలో తనకు సంతృప్తి వున్నదని, కొన్ని మటుకు రుచించలేదని చెప్పారు. పథకం మటుకు మంచిదని, నిద్రాభువులై వున్న ప్రజలను మేల్కొల్పి ఆలోచనకు దీర్ఘాలోచనకు దారిచూపిందని అన్నారు.

అయితే కొన్నిచోట్ల ముఖ్యమంత్రి పదవికై జరుగుతున్న పెనుగులాటలుమాత్రం అంత మందికాదంటూ త్వరలోనే అవి పరిష్కారమై పోగలవని ఆశిస్తున్నానన్నారు.

ప్రముఖ నాయకులు వైదొలగడంతో కేంద్రప్రభుత్వం పటిష్ఠమైనదా? అన్న ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ విభేదాలకు దారితీసే పోలికల జోలికి తాను పోదలచలేదని, కేంద్రప్రభుత్వం సమర్థంగా పని చేస్తున్నదని వక్కాణించారు.

చైనా–రష్యా విభేదాలు పెరిగినకొద్దీ వాటిప్రభావం ప్రపంచపరిస్థితిపై పడిందని, ఆవిధంగా భారత్‌పైకూడా దాని నీడపడిందని అన్నారు.

భారత్–చైనాలమధ్య వివాదమే చైనా రష్యాలమధ్య–వివాదానికి నాంది అని కొందరు అభిప్రాయపడుతున్నారు. కాని తానుమాత్రం అందుకు పూర్తిగా అంగీకరించనన్నారు.

ఇంతకుమించిపోయిన ఈ విషయమై ఎట్టి వివరణ చెయ్యలేదు.

ఒక ప్రశ్నకు బదులు పలుకుతూ ఫార్మోజాను తాము గుర్తించమని, గుర్తించే ప్రసక్తే లేదని అన్నారు. ఫార్మోజాతోవర్తక వాణిజ్యాలు గురించి తనకెట్టి ప్రతిపాదన అందలేదు, ప్రత్యేకమైన వాణిజ్యమేదైనావుంటే దాని పరిస్థితి తనకు తెలియదని చెప్పారు.

పాకిస్తాన్, చైనాలకు అంత బంధం వున్నంతకాలమూ మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు ఆస్కారం వుండబోదన్నారు.

భారత్–పాకిస్తాన్‌లు సర్యుద్ధ ఒడంబడిక చేసుకోవాలనే భారత్ ప్రతిపాదన ఇప్పటికీ అమలులో వున్నదన్నారు.

నిర్బంధంలో వున్న షేక్ అబ్దుల్లా విషయమై పరిశీలన జరుగుతున్నట్లు ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

కాశ్మీర్ ప్రభుత్వ నాయకునిగా తన స్థానంలో సదిక్ రావాలని బక్షీ ఘులాం మహమ్మద్ అభిలషించారని, బక్షీ అబ్దుల్‌రషీద్ రావాలని అభిలషించలేదని, ఇంతవరకు బక్షీ ఆశయం వెలవేయలేదని. ముందు ఏమిజరుగనున్నదో తాను చెప్పలేనని ఇంకొక ప్రశ్నకు శ్రీ నెహ్రూ బదులుచెప్పారు.

"జమ్మూ కాశ్మీర్ జాతీయమహాసభ భారత జాతీయ కాంగ్రెస్ అంతర్భాగం కాదు. అంచేత కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తన అభిప్రాయాలపై ఒత్తిడిచేసే ప్రసక్తే లేదు" అని శ్రీ నెహ్రూ విశదపరిచారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవి ప్రధాని నెహ్రూ చలోక్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 9: కాంగ్రెసు అధ్యక్ష పదవికి మీరు ఎవరిని ప్రతిపాదిస్తారని ప్రధాని శ్రీ నెహ్రూను పత్రికా ప్రతినిధులు నేడు ప్రశ్నించారు.

'అత్యుత్తముని ప్రతిపాదిస్తాను' అని ప్రధాని అనగానే అంతా నవ్వారు. అయితే వారి పేరేమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా ప్రధాని అది నమిష్టిగా నిర్ణయించుకోవలసిన విషయమని అన్నారు.

ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టోబరు 9: అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యే నిమిత్తము ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి గతరాత్రి సికింద్రాబాదులో ఢిల్లీ వెళ్లారు. వారు తిరిగి 11 వ తేదీన హైదరాబాద్ వస్తారు.

కొలంబో రాజ్యాల రెండో సమావేశం

ఘనా అధ్యక్షుని సూచన: కెయిరోలో నాసర్ సిరిమావో చర్చలపై ఆసక్తి

కైరో, అక్టోబరు 9 :

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, ఐక్య అరబ్బు రిపబ్లిక్కు అధ్యక్షుడు నాసర్ చైనా భారత దేశాల తగాదా 'అసలు స్వభావాన్ని' గురించే చర్చించవచ్చునని ఇక్కడ ఊహాగానం జరుగుతోంది.

శ్రీమతి సిరిమావో గురువారం ఇక్కడికి వస్తున్నారు. ఆ రోజు మధ్యాహ్నం ఒకసారీ, శనివారం మధ్యాహ్నం మరొకసారీ ఆమె శ్రీ నాసర్‌తో సమాలోచనలు జరపనున్నారు.

కొలంబో దేశాలు ఈ తగాదా పరిష్కారానికి ఇంకా కృషిచేసే, ఏదైనా ఒక కొత్త మార్గం అన్వేషించాలని శ్రీ నాసర్ గతవారం అలెగ్జాండ్రియాలో ప్రపంచ జర్నలిస్టుల మహాసభ ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. ఆయన ఆ మాట అన్నప్పటినుంచీ ఇకముందు జరగబోయేదేమిటా అన్నదానిపై ఇక్కడ ఊహాగానం ప్రారంభమయింది.

కొలంబోదేశాలు ఎన్నిసార్లు ప్రయత్నించినా చైనా కొలంబో ప్రతిపాదనను ఆమోదించ నిరాకరించటం ఇక్కడి అధికారవర్గాలలో ఆశాభంగం కలిగించింది. అందుచేత ఇప్పుడు ఈ నాయకులు ఇద్దరూ, అసలు ఆ రెండుదేశాలమధ్య తగాదా స్వభావాన్నీ, మంచిచెడ్డలనీ కూడా చర్చించవచ్చునని అనుకొంటున్నారు.

ఇక్కడి భారతరాయబారి అబిడ్ హుసేన్ మొన్న ఆరబ్బు రిపబ్లిక్కు ప్రధాని ఆర్థమంత్రి కలుసుకున్నారు. శ్రీ లంక ప్రధాని, అధ్యక్షుడు నాసరూ జరపబోయే సమాలోచనలు సంబంధించిన సంగతులే వీరు చర్చించివుంటారని భావించబడుతున్నది.

ఘనా అధ్యక్షుడు న్క్రుమా కొలంబో దేశాలు మళ్ళీ సమావేశమైనా చైనాభారత దేశాలు సరిహద్దు తగాదా తిరిగి చర్చించాలని సూచించారు. ఈ సమావేశం అక్రాలో జరగాలని మిగతాదేశాలు అయన జాబులు వ్రాశారు.

కైరోలోని ఘానాయబారి [illegible] అధికారులను చర్చించి [illegible] కలుసుకున్నారు. శ్రీ లంక ప్రధాని, అధ్యక్షుడు నాసర్ ఈ విషయంకూడా చర్చించవచ్చునని అనుకొంటున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యుల విధులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేటి సమావేశంలో బోర్డు కార్యకలాపాలను ఒక పద్ధతిలో నిర్వహించడానికి, సంస్థను బాగా పటిష్ఠం చేయడానికి, వీలుగా సభ్యులకు స్పష్టమయిన పనిని అప్పగించే విషయం చర్చించింది.

యు. పి. పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించింది. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి రేపు ఇక్కడకు రావలసిందిగా ఆదేశించింది. సమావేశానంతరం శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శ్రీ నెహ్రూను సంప్రతించారు. ఉపసంఘం రూపొందించిన కార్యక్రమం అమలు పద్ధతిపై అసంపూర్తి చర్చజరిగింది. రేపు ఇది కొనసాగుతుంది. అధిష్ఠానవర్గం కోరిన ప్రకారం మద్రాసు, పశ్చిమ బెంగాల్, లలో సమన్వయ సంఘాలు ఏర్పాటయినట్లు తెలపబడింది.

రేపు సాయంత్రం కార్యవర్గం పార్లమెంటరీబోర్డు సమావేశమవుతున్నాయి.

సిరియా ఇరాక్ సైనిక సమాఖ్య

ఉభయదేశాలమధ్య ఒప్పందం: సేనానిగా జనరల్ అమ్మాషి నియామకం

డెమాస్కస్, అక్టోబరు 9: సిరియా–ఇరాక్ మధ్య కలిసి సైనికసమాఖ్యగా ఏర్పడ్డానికి వీలుగా ఒక ఒప్పందం కుదుర్చుకున్నట్లు సిరియా నాయకుడు జనరల్ అమీన్ ఎక్ హాఫీజ్ ప్రకటించారు.

సిరియా, ఇరాక్ సమష్టి సైనికాధికారవర్గం ప్రధాన సేనానిగా ఇరాక్ రక్షణమంత్రి జనరల్ మెహ్దీ షాలేహ్ అమ్మాషి నియమితులయినారు. ఈ సమష్టి సైన్యం కార్యాలయం డెమాస్కస్‌లో వుంటుంది.



వాటికన్ సిటీ : సెయింట్ పీటర్సు చర్చిలో క్రైస్తవమత సంప్రదాయానుసారం పూజ, ప్రార్థనలు జరిగాయి. ఆరవ పోప్ పాల్ సింహాసనంపై ఆసీనులై వున్నారు. స్థంభాలచుట్టూ స్విస్ రక్షకులు కనుపిస్తారు. ఇరువైపుల అధికారులు, అతిథులు; ఎక్యుమెనికల్ కౌన్సిల్ రెండవ సమావేశాన్ని పోప్ ప్రారంభించారు. —యు. పి. ఐ.]

నదీజలాల సమస్యను రాష్ట్రాల మధ్య తగాదాగా ప్రకటించాలంటు

కేంద్రానికి మహారాష్ట్ర విజ్ఞప్తి: శ్రీశైలం ప్రాజెక్టుకు పూర్తి జలం వదలడానికి నిరాకరణ

బొంబాయి, అక్టోబరు 9:

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదాన్ని మహారాష్ట్ర, ఆంధ్ర మైసూరురాష్ట్రాల అధికారపూర్వకమైన తగాదాగా ప్రకటించాలని మహారాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని తెలుస్తున్నది.

ఈవిధంగా కేంద్రానికి ఉపహరించటంవల్ల ఈ తగాదాకు చట్టబద్ధమైన హోదానివ్వటం జరుగుతుందని రాష్ట్రప్రభుత్వ వర్గాలు అన్నాను. కేంద్రం ఇప్పటింకా ఈ తగాదా పరిష్కారానికి ఒక వివారణసంఘాన్ని వెంకొల్పాలని వారు సూచించారు. కేంద్రానికి అది సమ్మతం కానిపక్షంలో మహారాష్ట్రప్రభుత్వానికి సుప్రీం కోర్టుకువెళ్లే స్వేచ్ఛ ఉండాలని వారన్నారు.

తన న్యాయ సహోదార్లు ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించినమీదట మహారాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యను తీసుకున్నది.

ఈ తగాదా పరిష్కారం కానంతవరకు కృష్ణాగోదావరి నదీలోయ వ్యవహారాలకు నియమించదలచిన నదీమండలిలో మహారాష్ట్ర చేరదని రాష్ట్రప్రభుత్వం స్పష్టంచేసింది. మద్రాసుముఖ్యమంత్రి గోదావరి జలాలను సరఫరా చేయటానికి చేసిన ప్రతిపాదనను మహారాష్ట్ర ఉపసంహరించుకున్నది. శ్రీశైలం ప్రాజెక్టుకు ఆంధ్ర కోరిన 264 శ. కో. ఘ. అడుగులలో 18 శ. కో. ఘ. అడుగులకు మించి వీరు యివ్వరు.

మహారాష్ట్ర తీసుకున్న ఈ చర్యలలో కేంద్ర నదీజలాల వివాద పరిష్కారానికి గతంలో కన్నా గట్టి చర్యలు తీసుకోవచ్చునని భావిస్తున్నారు.

తగాదా విషయంలో ఇష్టపడని వారిపై ఏదో ఒక పరిష్కారాన్ని రుద్దాలనే ఉద్దేశ్యం కేంద్రానికిలేదని ప్రధాని రాష్ట్రప్రభుత్వానికి హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది. దీనినిబట్టి శ్రీశైలం, పోచంపాడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు కేంద్ర నీటిపారుదల మంత్రిత్వశాఖ యిచ్చిన అంగీకారం భాయంకాదని ఇచటి అధికారవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ పరిస్థితిలో నిపుణులు రెండుసదుంలో అభ్యర్థమయ్యే నీరును గురించి, ఇతర సాంకేతిక విషయాలను గురించి సమాచారాన్ని సేకరించవలసి యుంటుంది. నారీ పనిని పూర్తిచేయటానికి 6 నెలలు తీసుకుంటారని భావిస్తున్నారు.

సుప్రీంకోర్టుకువెళ్లే హక్కును యివ్వవలసిందిగా మహారాష్ట్ర చేసిన అభ్యర్థన విషయమై కేంద్రం యింకా ఎట్టి నిర్ణయం తీసుకోనలేదు. నదీమండలి విషయంలో మహారాష్ట్ర వెలిబుచ్చిన అయిష్టాన్ని మన్నించటానికి కేంద్రం మాట యిచ్చిందని తెలుస్తున్నది. (ఐ. పి. ఐ.)

కైరాన్ పై ఆరోపణలు: త్వరలో నెహ్రూ నిర్ణయం

యదార్థాంశాలపై సుప్రీంకోర్టువ్యాఖ్యలను ఇతరులు సవాలుచేయవచ్చని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 9: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌మీద వచ్చిన ఆరోపణలను "రానున్న కొన్ని రోజులలో పరిశీలించి తాటి పైనా అభిప్రాయాలను వ్యక్తం చేయగలన"ని ఆశిస్తున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెల్పారు.

ఈ ఆరోపణలతోపాటు కేరళముఖ్యమంత్రి శ్రీ ఎల్. శంకర్‌మీద వచ్చిన ఆరోపణలను కూడా ఆయన పరిశీలిస్తారు.

శ్రీ కైరాన్‌ను విమర్శిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గూర్చి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, "వాద ప్రతివాదాలకు దిగటం నాకు ఇష్టం లేదు" అని శ్రీనెహ్రూ అన్నారు. అయితే "దేశ వ్యవహారాలలో ఏమి జరిగినప్పటికీ, దాని తాలూకు నైతిక అంశాలకు" తాము అత్యధికమైన విలువ ఇవ్వగలమని కూడా ఆయన చెప్పారు.

ఈ విషయంలో తమ నిర్ణయాన్ని కొద్ది రోజులలో వ్రాయగలమని ఆయన ఆశిస్తున్నారు.

శ్రీ కైరాన్‌మీద వచ్చిన ఆరోపణలన్నీ ఇంతవరకూ ఒక నిర్ణయానికి రాకపోవడం చాలాసేపటికూ తమ తప్పేనని శ్రీ నెహ్రూ అన్నారు. బొత్తిగా తీరుబడిలేక నేనీవిషయాలను గూర్చి ఆలోచించలేదు. అప్పుడప్పుడు ఏదో ఆలోచించినా, తుదినిర్ణయానికి రావాలంటే మనస్సు లగ్నం చేయవలసి ఉంటుంది.

అందువల్లనే కేరళ విషయంలోనూ, పంజాబ్ విషయంలోనూకూడా ఆలస్యం జరిగింది. కాని కొద్దిరోజులలో వీటిని పరిశీలించి, దా అభిప్రాయాలను వ్యక్తంచేయగలనని ఆశిస్తున్నాను" అని ఆయన విశదించారు.

మీ "అధికారమే"మిటని ప్రశ్నించగా "సమంజసమైన నిర్ణయానికి రావటం" అని శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు.

శ్రీ కైరాన్‌ను విమర్శించిన సుప్రీంకోర్టు అధికారాన్ని కాపాడవలసిన అవశ్యకత లేదా? అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటే చెక్కుచెదరని యదార్థాలను ప్రస్తావించవలసి వుంటుందనీ, వాటిని తామిక్కడ చర్చించజాలమనీ శ్రీ నెహ్రూ చెప్పారు. సుప్రీంకోర్టు అధికారాన్ని కాపాడవలసిన అవసరం వున్నమాట నిజమేనని, అయితే సుప్రీంకోర్టు "చలామణి యాలు చెబుతుందనీ, పరిస్థితర్థాలకు చెందిన చెక్కుచెదరని యదార్థాలపై తీర్పు ఇస్తుంద"ని ఆయన అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా

న్యూఢిల్లీ, అక్టోబరు 9: వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్మిటర్‌ను గూర్చిన ఒప్పందంలో మార్పులు అంటూ జరగనిదే, ఆ ట్రాన్స్మిటర్లను భారత్‌లో నెలకొల్పడం సాధ్యం కాదు అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు స్పష్టంగా ప్రకటించారు.

"ఇందులోవున్న ప్రధానమైన విషయం ఇది. ఈదేశంలో నెలకొల్పబడిన ఒక ట్రాన్స్మిటర్ ద్వారా మరోదేశానికి సంబంధించిన వార్తలు ప్రసారం కారాదు" అని ఆయన అన్నారు.

ఇప్పుడు ఈ ఒప్పందాన్ని గూర్చి ఏవో మంతనాలు జరుగుతున్నాయిగాని, అవి చెప్పుకోదగినవి కావు అని గూడా ప్రధాన మంత్రి వెల్లడి చేశారు.

ఈ వ్యవహారాన్నిగూర్చి విలేఖరులు వేసిన ప్రశ్నలకు సమాధానంచెప్తూ, ఈ ఒప్పందాన్ని మార్చడానికి జరుగుతున్న మంతనాలలో ఏ విధమైన అభివృద్ధీ కన్పించడంలేదని, అసలిక్కడ ప్రారంభమైందాయో, అక్కడికే పున్నాయని ప్రధానమంత్రి తెలియజేశారు.

భారత్ పై ఆయూబ్ తీవ్ర అపప్రచారం

కరాచీ, అక్టోబరు 9 :

నిన్న బహావాల్‌పూర్‌లో తనకు జరిగిన సన్మానం సందర్భంలో మాట్లాడుతూ పాకిస్తాన్ అధ్యక్షుడు భారత దేశంపై తమ తీవ్ర అపప్రచారాన్ని ఉధృతం చేశారు. భారత సైనిక పాటవాభివృద్ధివల్ల ఏర్పడుతున్న సవాల్‌ను పాకిస్తాన్ ఎదుర్కొంటుంది అన్నారు.

జనరల్ ఆయూబ్ తన ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: బ్రిటిషువారు ఈ ప్రాంతం నుంచి వైదొలగినందువల్ల పై నికంగా ఏర్పడ్డ అవాంతర దశను తిరిగి భర్తీ చేసుకోవాలని భారతదేశం ఆలోచన చేస్తున్నది, కాని పాకిస్తాన్ మాత్రం ఆకార్యాన్ని ఎన్నటికి కొనసాగనియ్యదు.

"చుట్టుప్రక్కలవున్న రాజ్యాలను కాజేయ్యాలని, వాటిపై ఆధిపత్యం సంపాయించాలనిగూడా భారతదేశం కలలు కంటున్నది. అటువంటి ఉద్దేశంతో భారతదేశం ఏకక్షణం ఇరుగుపొరుగు రాజ్యాలపై దండయాత్రకు దిగినా, అది మొత్తంయుద్ధంగా మారిపోతుంది.

"భారతదేశంలో అన్ని సమస్యలను స్నేహభావంతో పరిష్కారం చేసుకోవాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. కాని ఆ భారతదేశానికి పాకిస్తాన్ అంటే ద్వేషంతో ఇంకోభావమే స్ఫురిస్తున్నదేమో. అందువల్లనే ఆ దేశంతో సామరస్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని మనం మేము ప్రయత్నిస్తున్నప్పటికీ ఎందుకు కొరగకుండా పోతున్నాయి. కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఎంత ప్రయత్నం చేయవచ్చో అంత ప్రయత్నాన్ని పాకిస్తాన్ చేస్తుంది, ఈ సమస్యమనకు తీవ్రమైన సమస్య."



చేలురకం విత్తనాల ఉత్పత్తి అభివృద్ధి

సిబ్బందికి ప్రోత్సాహం ఇచ్చే కేంద్ర పథకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7: విత్తనాల అభివృద్ధిలో క్షేత్రాల సిబ్బందికి మరింత ఉత్సాహము, ప్రోత్సాహం ఇచ్చేందుకు వీలుగా కొన్ని సౌకర్యములు అందజేయాలని కేంద్రప్రభుత్వం విధిరాష్ట్రాలకు సలహా ఇచ్చింది. ఆగస్టులో రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రుల సమావేశం ఇట్టి పథకాన్నే సిఫార్సు చేసివున్నది.

ఇప్పుడు కేంద్రం పంపిన వర్తమానంలో ఉత్తమంగా నిర్వహింపబడిన క్షేత్రాలకు లాభకరమగునట్లుచేసే పథకాన్ని సూచించింది. రాష్ట్రప్రభుత్వాలు అధికారికి 'మెట్రో బిల్' ఇవ్వాలని తెలిపింది. సిబ్బందికి ఖర్చులో సగం భరిస్తున్నదని కూడా హామీనిచ్చింది. ప్రభుత్వం ఆదాయం అధికమగునే రాష్ట్రానికి రాయితీ (టాక్స్) విధించుటకు సంసిద్ధతను తెలిపింది. చేలురకం విత్తనాలు ఉత్పత్తి అయేటట్లు చూడటమే ఈ పథకం ఆశయం.

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక

1-11-63 పూర్ణిమనాడు పాంపాయసం (క్షీరంతో) దీసికుంటేఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot, U.P.

కృష్ణా జిల్లా పరిషత్తు. చిలకలపూడి

టెండరు నోటీసు నెం. 9/63-64

తేది 22—10—1963 సా॥ 4 గంటలకు లూ దిగువ నుదహరించిన పనులకు టెండర్లు ఆహ్వానించబడి అదే రోజున సా॥ 4-30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండరు ఫారములు 21-10-63 వ తేదీన సా॥ 5 గంటలకుమాత్రమే అయా పనులకు యెదురుగా చూపబడిన ఖరీదుకు విక్రయించబడును. పనులకు యెదురుగా చూపబడిన డిపాజిట్టులను కృష్ణాజిల్లాలోని స్టేటు బ్యాంకు శాఖలో జమకట్టి సదరు చలానాను ప్రతి ఒక టెండరుకు జతపర్చవలెను. పైకము "కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండు"కు కట్టవలెను. తదితర రకమైన డిపాజిట్టులను తీసుకొనబడవు. ఏ ఒక్క టెండరైనను లేదా అన్ని టెండర్లు లేదా కొన్ని టెండర్లు అయినను కారణము తెలుపకుండా నిరాకరించుటకు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి అధికారము గలదు. మిగిలిన వివరములన్నియు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

పథకపు నెం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తము	పనిపూర్తి చేయు కాలము	పనియొక్క వివరము	సెక్యూరిటీ డిపాజిట్టు	టెండరు షెడ్యూలు ఖరీదు
		రు.			రు.	రు.
1.	చిలకలపూడి పాత జిల్లా పరిషత్ ఆఫీసు బిల్డింగు నకు ప్రత్యేకమరమ్మతులు.	7000	3 నెలలు	ఎల్.ఎస్.	175	5-10
2.	చిలకలపూడిలోని జిల్లాపరిషత్ అదనపు బిల్డింగు చుట్టూ మట్టి మెటలు రోడ్డు వేయుట.	12500	1 నెల	"	320	5-10
3.	చిలకలపూడిలోని జిల్లాపరిషత్ అదనపు బిల్డింగునకు ఉత్తర, పడమరలుగా ప్రక్కల రోడ కట్టుట.	6000	1 నెల	"	150	5-10
4.	పోర్టు గుడి నుండి శ్రీరంగపురము మీదుగా రేడియోస్టేషనుకి మెటలు రోడ్డు వేయుట.	75000	6 నెలలు	"	1875	10-20
5.	పెన్నలపాడు నుండి మచిలీపట్టణం వరకు 4/4 నుండి 5/4 వరకు మెటలు రోడ్డు వేయుట.	60000	6 నెలలు	"	1500	10-20
6.	పెన్నలపాడు జిల్లా పరిషత్ హైస్కూలు నకు మరమ్మతు చేయుట.	6000	2 నెలలు	వర్షంపేజి	150	5-10

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఇన్‌ఛార్జి).

జిల్లా పరిషత్, కృష్ణా, చిలకలపూడి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ

ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

పైన శీర్షిక నుదహరించబడిన పనికి సీలువేసిన టెండర్లు శ్రీ నూపరింటెండింగు ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖ జిల్లావారికి 12-11-63 మధ్యాహ్నము 4-30 గం॥ వరకు పంపవచ్చును.

పథకపు నెం.	పనియొక్క పేరు	కాంట్రాక్టు ఫారము	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	టెండరు సెట్టు ఖరీదు
1.	గుంటూరు రోడ్ పొంగిపొరలు ధూమూలో పీడి, లక్రస్, టెక్నో కాంక్రీటు నిర్మాణము మరియు స్పిల్‌వేలు ప్రొటెక్షన్ వర్కు లారి కట్టడము పనులు చేయుట.	K2	రు. 15.44 లక్షలు	రు. 38,600	12 నెలలు	రు. నాన్ రిఫండబుల్ 30-60

పై పనులకు పంపబడిన పనులు సీలేరు ఆనకట్ట వద్ద జరుగును. సదరు ఆనకట్ట విశాఖపట్నం జిల్లాలో రోడ్డు రైల్వే స్టేషనునుండి సుమారు 100 మైళ్ళు గలదు.

టెండరు పెట్టదలచువారు పైన సుదహరించబడిన పథకపు సొమ్ము శ్రీ నూపరింటెండింగు ఇంజనీరు వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ఎయిర్ మెయిల్ ద్వారా పంపి, సదరు పథకపు సొమ్ము పోను మిగిలిన పైకము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరున కట్టిన ధరావత్తు సొమ్ము పోను మిగిలిన పైకము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరున "Revenue Deposits to the credit of the Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru" ఏ బ్యాంకు డ్రాఫ్టైనను G.O.M.S. 3004 P.W.D. తేది 25-11-57 నుదహరించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎలక్ట్రిసిటీ (పబ్లిక్ వర్క్స్) వారి భాగాలో రూ. 50,000/- లు డిపాజిట్ చేసినచో సదరు టెండరుదారుడు టెండరు ధరావత్తు క్రింద 1% మాత్రము కట్టినచాలును.

టెండరు సెట్టు ఖరీదు ప్రధాన్య బ్యాంకులోగాని, ప్రధాన్య ట్రెజరీలోగాని, సబ్ ట్రెజరీలోగాని ప్రతి భాగాలో ఒక కట్టవలెను.

"P.W. III Other - Remittances - Receipts on account of Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru, Vizag District."

టెండరు సెట్టు ఖరీదు ఏ పట్టణములోను వాడకు చేయబడదు. టెండరు సెట్టు 15-10-63 న ఇంజనీరుగారిని, విశాఖపట్నం బ్రాంచిఆఫీసునుండిగాని డివిజనల్ ఇంజనీరు (సివిల్) ఎలక్ట్రిసిటీ విభాగము మెయిన్, ఖైరతాబాద్, హైదరాబాద్‌నుండిగాని పొందవచ్చును.

ఏ కారణ మివ్వకయు టెండరులన్నిటిని ఈ ఆఫీసునుండి, ఆఫీసు పని చేయు కాలములో రద్దుచేయవచ్చును.

Telegrams : SEELENGER { CHINTAPALLI / VISAKHAPATNAM

(సం) జె. ఎ. మర్రె,

సూపరింటెండింగ్ ఇంజనీరు, సివిల్ సీలేరు, హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము.

మద్రాసు వార్తలు

కన్యాకుమారి స్నానఘట్టం దగ్గర వివేకానంద విగ్రహం

మద్రాస్, అక్టోబరు 7:—కన్యాకుమారి స్నానఘట్టం దగ్గర స్వామి వివేకానంద విగ్రహ స్థాపనకు మద్రాస్ ప్రభుత్వము సుముఖంగా లేదు. విగ్రహాన్ని ఏర్పాటు చేసినా దీనినుండి చూచేవారికి అది స్పష్టంగా కనబడదు గనుకను, కొండదగ్గరకు వెళ్లటము యాత్రికులకు కష్టము గనుకను ప్రభుత్వము స్మారక సంఘం చేసిన ఈ ప్రతిపాదనకు సుముఖంగా లేనట్లు తెలుస్తున్నది.

1964 లో లక్షటన్నుల బియ్యం సేకరణ

మద్రాస్, అక్టోబర్ 8: 1964 లో ఆహారధాన్య నిల్వపథకము క్రింద లక్షటన్నుల బియ్యం సేకరించాలని మద్రాస్ ప్రభుత్వము వారు తాత్కాలికముగా నిర్ణయించారు. రెండు లక్షల టన్నులు సేకరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వము సూచించింది. కాని రాష్ట్రంలోని పరిస్థితులనుబట్టి రాష్ట్రప్రభుత్వము పై నిర్ణయానికి వచ్చింది.

సర్జికల్ పరికరాల కర్మాగారం

మద్రాస్, అక్టోబరు 8: సోవియట్ సహకారంతో సందర్శకులలో ఏర్పాటు అవుతున్న సర్జికల్ పరికరాల కర్మాగారంలో 1964 మధ్యలో పుత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ కర్మాగారానికి కావలసిన పరికరాల్లో నాల్గవ వంతు స్థానికముగానే తయారు అవుతున్నాయి. శిక్షణ నిమిత్తము సాంకేతిక సిబ్బందిని బొంబాయి, కలకత్తా, బెంగుళూరులకు పంపారు.

కేంద్ర శాసనాల పరిశీలనకు శాసనసభల సంఘం

మద్రాస్, అక్టోబరు 7: రాష్ట్రానికు వర్తించే కేంద్ర శాసనాలను పరిశీలించుటకు గాను ఉభయ శాసనసభల సభ్యులతో గూడిన ఒక "రాజ్యాంగ సంఘము"ను ఏర్పాటు చేయాలని శ్రీ కె. సంతానము నేడు సభాపతికి సూచించారు. ట్రిప్లికేన్ వైజ్ఞానిక అకాడమీలో మాట్లాడుతూ శ్రీ సంతానం పై సూచన చేశారు. సభకు సభాపతి శ్రీ వెల్లి పాండ్యన్ అధ్యక్షత వహించారు.

కామరాజ్ పథకము గూర్చి ప్రస్తావించి "మద్రాస్ కోసము ఉద్దేశించిన ఈ పథకమును దేశ వ్యాప్తముగా అనుసరించడము మంచిది గా"దని శ్రీ సంతానం అన్నారు.

ధరల పరిశీలనకు ప్రత్యేకవిభాగం

మద్రాస్, అక్టోబరు 7: జీవితావసర వస్తువులగూర్చిన భోగట్టా సేకరించే నిమిత్తము పౌరసరఫరాలశాఖలో ఒక ప్రత్యేకవిభాగమును ఏర్పాటుచేయాలని మద్రాస్ ప్రభుత్వము సంకల్పించింది. ధరలను స్థిరముగావుంచే కార్యక్రమంక్రింద కేంద్రము సలహానను సరించి ఈ ఏర్పాటుచేస్తున్నారు.

ప్రీమియమ్ ప్రైజ్ బాండ్లు: మద్రాసుకు 4 వ స్థానం

మదరాసు, అక్టోబరు 6: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి అయిదుమాసాలోన్లను ప్రీమియం ప్రైజుబాండ్ల అమ్మకాలలో మదరాసు రాష్ట్రానికి నాల్గవస్థానం లభించింది. దేశం మొత్తం మీద రు 113 లక్షల బాండ్లు అమ్మకంకాగా మద్రాసు రు 9 లక్షల విలువగల బాండ్లు అమ్మింది.

రు 28 లక్షల అమ్మకంతో మహారాష్ట్ర ప్రథమస్థానాన్ని ఆక్రమించింది.

కోడంబాకం ఆస్పత్రికి ప్రారంభోత్సవం

మదరాసు, అక్టోబర్ 6: ప్రజలకు ఎక్కువ వైద్యసదుపాయాలు కల్పించటానికి రాష్ట్రప్రభుత్వము, మదరాసు కార్పొరేషను తదితర స్థానికసంస్థలు ఎంతో పాడుపడుతున్నాయనీ, అయినా అగినంత వైద్యసదుపాయాన్ని అభివృద్ధిపరచాలంటే యింకా చాలా కృషిచేయవలసి ఉన్నదనీ ముఖ్యమంత్రి శ్రీ యం, భక్తవత్సలం, నేడు కోడంబాకం వద్ద కార్పొరేషన్ ఉచిత వైద్యశాలకు ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు. ప్రభుత్వసంస్థలు, పురపాలక సంస్థలు వరిమితమైన సాధన సంపత్తిగలవి కావటంవల్ల, ప్రజలు ముఖ్యంగా నగరాల్లోను పట్నాల్లోను నివశిస్తున్నవారు ముందుకువచ్చి ఆస్పత్రులు, పాఠశాలలు మొదలైన ప్రజాక్షేమ నిర్మాణానికి తోడ్పడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

కోడంబాకం ఆస్పత్రికి ఖర్చు అయినదు 27500 మొత్తాన్ని మద్రాసు లయన్స్ క్లబ్ విరాళంగా యిచ్చింది.

న్యాయమూర్తి అప్పీలు

సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 7: కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జె. పి. మిత్తర్ పాక్కులు సాకర్యాలు, ఎందుకు పునరుద్ధరించరాదో తెలియజేయ వలసిందిగా కోరుతూ తమకు హైకోర్టు ప్రత్యేక న్యాయమూర్తిపర్యం ఒక ఆదేశం ఇవ్వాలని చేసిన నిర్ణయంపై ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. దాతలుచేసిన అప్పీలు గురించి సుప్రీంకోర్టు తన తీర్పును వాయిదావేసింది.

మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్లో పేర్కొన్న ప్రకారం (జనన తారీకు) శ్రీ మిత్తర్ 1961 డిసెంబరు 27 న పదవీ విరమణ చేయవలసి వస్తుందని దేశీయాంగ శాఖ 1961 మే లో తెలిపింది. కాని శ్రీమిత్తర్ తాము తమ జననతారీఖు 1904 డిసెంబరు 27 గా ఉద్యోగంలో చేరముందు తెలిపినుని కనుక 1964 డిసెంబరు 27 లోగా తాము ఉద్యోగంనుంచి తప్పకోబోనని వాదించారు. ప్రధాన న్యాయమూర్తి మాత్రం 1961 డిసెంబరు 27 తరువాత ఏ పనిని ఈయనకు అప్పగించలేదు.

శ్రీ మిత్తర్ 1962 జనవరి 2 న ఒక రిట్‌ను హైకోర్టులో దాఖలుచేశారు. తాను ఉద్యోగంలో చేరినప్పుడు ఇచ్చివున్న తారీఖును మార్చటానికి హక్కులేదని వాదించారు. అరిట్ కొట్టివేయబడింది. అప్పీలులో స్పెషల్‌బెంచి తీసుకున్న ఒక ఆదేశం జారీచేయాలని విజ్ఞప్తి యించింది. అడ్వకేట్ జనరల్ శ్రీ దత్తార్ వాదిస్తూ ప్రధాన న్యాయమూర్తికి అలా ఆదేశం ఇచ్చే అధికారం హైకోర్టుకు లేదన్నారు. పైగా పుట్టినతారీఖు విషయమై వివాదం కలదన్నారు. ఎనుక రాజ్యాంగం 226 సూత్రం ప్రకారం ఇది నిలిచియున్న సందర్భం కాదని సూచించారు. హైకోర్టు తనకంటే తక్కువ హోదాగలవారికి మాత్రమే ఆదేశం జారీ చేయగలదన్న సూత్రం ప్రస్తావించారు.

వాటికన్‌లోని భారతప్రతినిధి శ్రీ మహమ్మద్ రవూఫ్ (షెర్వానీతో వున్నవారు) తన కుమారునితోకలిసి అక్టోబరు 2 న పోప్ పాల్‌ను కలుసుకున్నారు—యు. పి. ఐ.

క్రీడారంగం

విజయవాడ డివిజన్‌కు బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

మధురలో రైల్వేప్రాంతీయ పోటీల ఫలితాలు

మధురై, అక్టోబర్ 8: నేడిక్కడ దక్షిణరైల్వే ఇంటర్ డివిజనల్ బాల్ బాడ్మింటన్ ఫైన్స్ ఫైనలులో విజయవాడ, మద్రాసును 22-29, 29-10, 29-13 పాయింట్లతో ఓడించేసింది. డబుల్స్ ఫైనల్సులో కూడా విజయవాడ త్రోచీపై 19-29, 29-15, 29-17 పాయింట్లతో గెలుపొందింది.

రెండుపోటీలు రసవత్తరంగా సాగినవి.

బాస్కెట్‌బాల్ ఫైనల్సులో మధుర డివిజన్ మద్రాసుపై 79-71 పాయింట్లతో గెలుపొంది వరుసగా మూడవసారి రోలింగ్ ట్రాఫీ గెలుచుకొన్నది.

ఉస్మానియాపై పూనా గెలుపు

మద్రాసు, అక్టోబర్ 8: నేడిక్కడ మెమోరియల్ హాల్‌లో జరిగిన దక్షిణమండలంలోని విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలలో పురుషుల మ్యాచీలలో నరుటి విజేతలైన ఉస్మానియాను పూనా 3-2 మ్యాచీలో ఓడించి సెమి ఫైనల్సులో అడుగుపెట్టింది.

పూనా మద్రాసుకు, బొంబాయి ఆంధ్రకు సెమిఫైనల్సు జరుగవలసి వున్నది.

నేడు ఆంధ్ర గుజరాత్‌ను, మద్రాసు బరోడాను, బొంబాయి మైసూర్‌ను, పూనా కర్ణాటక్‌ను ఓడించినది.

స్త్రీల పోటీలో ఉస్మానియా పూనాపైన, మద్రాసు బరోడాపైన గెలుపొందినది.

ముఖ్యమైన పోటీల ఫలితములిచ్చి (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు):

పూనా; ఉస్మానియా 3-2 మ్యాచీలు

మద్దాని: ఏ. ని. పానుమంతరావు (ఉస్మానియా) 21-17, 21-19 పాయింట్లు.

ఎస్. ఆజమ్ (ఉస్మానియా): ఏడిపన్ 21-17, 21-15.

ఆజం, ఆర్. రెడ్డి, మద్దాని, గయక్వాడ్: 21-17, 21-19.

మద్దాని: ఆజం: 14-21, 21-12, 21-19.

ది వాన్: పానుమంతరావు 21-16, 23-21.

ఆంధ్ర: గుజరాత్-3; 1 మ్యాచీలు.

వీరభద్రరావు (ఆంధ్ర) సంపత్ 21-14, 21-12.

వీ. పరేఖ్: టి. మురళీసుందరం (ఆంధ్ర) 22-20, 21-19.

రావు, మురళీసుందరం: పరేఖ్, సంపత్ 21-16, 21-19

మురళి సుందరం: సంపత్ 21-15, 21-17,

ఉస్మానియా స్త్రీలపోటీ: పూనా 3-0 మ్యాచీలు.

కుమారి వసీం సుల్తానా (ఉస్మానియా): కుమారి ఘట్టే 21-10, 22-20

కుమారి ఖయర్ ఉన్నీసా (ఉస్మానియా): కుమారి సావంత్ 21-10, 12-21, 21-18.

వసంతుల్తానా, ఖయర్ ఉన్నీసా: ఘట్కే. నాయక్ 21-14, 21-15.

రౌడ్రే బదులు స్మిత్ నాయకత్వం

లండన్, అక్టోబరు 8: భారత్‌లో ఎన్నో సంవత్సరాలక్రింట పర్యటించే ఇంగ్లండు క్రికెట్ జట్టుకు వార్విక్ షైర్ కెప్టెన్ మైక్ స్మిత్ నాయకత్వం వహిస్తారు.

ఈయన మొదట వైస్‌కెప్టెన్‌గాను, కౌడ్రే కెప్టెనుగాను ఎన్నికైనారు.

కౌడ్రే లోగడర్డ్స్ టెస్ట్‌లో ముంజేతికి దెబ్బ తగిలినందువల్ల దెబ్బ ఇంకా సరుకానందువల్ల ఆయన భారత్ రావడంలేదు. సర్రే ఆటగాడు ఎస్. జె. స్టీవెర్ట్ వైస్‌కెప్టెన్‌గా నిర్ణయమైనారు.

కూడ్రిపర్యటన రద్దు

లండన్, అక్టోబర్ 7: వచ్చే వసంతరం భారతదేశంలో పర్యటించనున్న యం. సీ. సీ. జట్టుకు నాయకత్వం వహిస్తారని ఆశించిన కాలిన్ కూడ్రే, యీ పర్యటననుంచి విరమించుకున్నారు. ఆయన నుంచేరికి తగినసగాయం యింకా మానలేదు కూడ్రే తరువెనుకటి నిర్ణయాన్ని మార్చుకోనవలసి వచ్చింది.

యం. సీ. సీ. జట్టుకు ఉపనాయకుడుగా మొదట్లో నిర్ణయించబడిన మైక్ స్మిత్, కెప్టెన్ పదవిని స్వీకరిస్తారు, యం. స్టీవార్డ్, ఉపనాయకుడుగా యీ జట్టులో చేరుతారు.

కె. లక్ష్మణరావుకు కారమ్స్ బిరుదు

మదరాసు, అక్టోబరు 6: విలివాకం తెలుగు పడత మందిర వార్షికోత్సవాల సందర్భంలో నిర్వహించబడిన కారమ్స్ సింగిల్స్ పోటీలో కె. లక్ష్మణరావు, ఏ. పి. రంగారావును డబుల్స్‌లో యస్. వి. నరసింహారావు, పి. చంద్రధరరావులు, సి. పానుమంతరావు, పి. జి, ఆచారిగార్లను పోడించి, వరుసగా సింగిల్. డబుల్స్ బిరుదాలను కైవసం చేసుకున్నారు.

ఇంకా చదరంగపు పోటీలో జె. రమేష్, వి. ఆర్. శేషగిరిరావును, స్నైకర్ పోటీలో వి. ఆర్. శేషగిరిరావు, కె. మధుసూధనరావును ఇండించారు. స్లో సైకిలింగ్‌లో పి. పానుమంతరావును చెడుగుచు పోటీలో కె. లక్ష్మణరావు, వి. ఆర్. శేషగిరిరావు, సి. ఏరటి రామయ్య, పి. వెంకటేశ్వరరావు, ఎం. రాంజీ, ఎస్. భ్రమరావారిగార్ల జట్టుకు బహుమతులు లభించాయి.

నుస్రసిద్ధ చదర చిత్ర దర్శకులు శ్రీ జి. రామినీడు ఆ యా పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 9: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్‌ఫైన్

1. సన్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కుళ్ళుబియ్యం	56/61
4. నంబరు 19 బియ్యం	52/60
5. గొట్టిబియ్యం	49/50
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. ఢిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	40/46
12. పాత్రి జొన్నలు	30/36
13. పచ్చ జొన్నలు	30/32
14. పసుపు	132/150
15. కందులు	65/70
16. ఎర్రకందులు	55/66
17. పెసలు	44/50
18. మినుములు	58/63
20. శనగలు	51/52
21. ఉలవులు	26/27.50
22. బెల్లము	90/95
23. మిర్చి	180/242
24. చింతపండు	35/70
25. ఉల్లిగడ్డ	19/25
27. గోధుమలు	57/64
28. కుక్క గోధుమలు	55/57
29. కుసుమలు	45/49
30. నువ్వులు	95/100
31. ఇలాతి పలుకు చిన్నవి	60/81
32. ఇలాతి పప్పు పెద్దది	113/116
33. ఆముదాలు	57/59
34. పత్తి గింజలు	33/35
35. నూనె	18.50
36. పెద్ద కందిపప్పు	92/94
37. చిన్న కందిపప్పు	85/88
38. పెసరపప్పు	79/82
39. శనగ పప్పు	63/65
40. పీస శనగ పప్పు	56/61
41. మినపప్పు	74/75
42. లంక పప్పు	52/54
43. ధనియాలు	55/65
44.	54/65

వెండిమార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 9: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 230-00
2. వెండి 10 గ్రాములు రు. 2-35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 9:

వెండి కిలోగ్రాం రు. 238.00

వెండి (చిల్లరధర) (10 గ్రాములు) రు. 2.40

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 178.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు. 29.50

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు రు. 142

వేరుశనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం)

బోల్డు	78-00
సుపీరియర్	80-00
శీతకాలపు పంట	72-00

కొబ్బరినూనె

(10.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 51-75
ఆలోస్	రు. 51.00
రాజా	రు. 51.00

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, అక్టోబర్ 11

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 టి. ఎస్. రాజరత్నంపిళ్లై, నాదస్వరం 7-45 ఎస్. మహమూద్ 8-15 లేతభక్తిపాటలు: 8-30 పి. కుప్పస్వామి: వయొలిన్.

మ॥ 11-40 (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ) 12-30 (విజయవాడనుండి రిలే) 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 మరాఠీ శ్రోతలకు 7-15 గాంధీవర్ (ఉర్దూ) 7-30 బి వరె 7-45 (మద్రాస్ నుండి రిలే) 9-55 ఢిల్లీవరె 9-15 ఉ. వా. 9-30 బి వరె 9-45 హనన్ మహమూద్ 10-00 మల్లి ఖార్జున్ మన్సూర్: ఖయాల్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీ.)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

[హైదరాబాదు మాత్రమే]

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వరె

(49.02 మీ.)

8-00 ఎ వరె.

(42.02 మీ)

మ. 11-40 ఎ వరె 12-10 వాద్య కదంబం 12-30 ఎ వరె 2-00 పి. కుప్పస్వామి: వయొలిన్.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (మద్రాస్‌నుండి రిలే) 7-45 ఎ వరె 9-15 ఢిల్లీవరె 9-30 (విజయవాడనుండి రిలే) 9-45 పాకాల పిస్రాతిదేవి 10-30 ఎ వరె 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-45 (హైదరాబాదునుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 గాంధీమార్గము 7-30 హనుమాన్ వాద్యకృతులు: వోలేటి వెంకటేశ్వర్లు 8-15 (హైదరాబాదునుండి రిలే) 8-30 హైదరాబాద్ వరె.

మ. 11-30 రాష్ట్రానగం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారతదేశం చైనాభూతం 12-20 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమం 1-40 హిం. వా.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషము 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (మద్రాసు నుండిరిలే) 8-55 ఢిల్లీవరె 9-25 వ్యవరి పరి 9-30 ధర్మాత్ములు: నాటిక 9-45 ఎస్. చంద్రశేఖర్: వయొలిన్ 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పాడల్‌గర్ 7-00 గాంధీ అంజలి 7-10 త. వా. 7-20 తిరుచ్చివరె 8-00 మధుర గీతం.

మ॥ 1-00 హిం దూ స్థానీ సంగీతము 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి రి 2-00 త. వా.

సా॥ 5-30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 6-05 ప్రాంతీయ కౌయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 రూపకం (తమిళం) 7-45 బి వరె 9-00 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-30 మెల్లిశై 9-45 సంగీతామృతం 10-00 చిత్రగానం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరె.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 1-00 మాడర్ విగడ్: స్త్రీలకు 1-40 గీతమంజరి.

(211.3 మీ 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణసూచన 6-35 ఎస్. బాలసుబ్రహ్మణ్యం సంగీతమాల 7-30 జయభేరి: రూపకం 7-45 మధుర మణిబయ్యర్ 8-55 ఢిల్లీవరె 9-30 ఆంగ్ల పసంగం 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, అక్టోబరు 8: డిశంబర్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.36
ముగింపు ధర	33.40

డా॥ కిచ్లూప్మృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 9: ప్రఖ్యాత స్వాతంత్ర్య వీరుడు డా. కిచ్లూ 75 సం॥ వయసు నేడు ఇచ్చట మరణించారు.

డా॥ చెన్నారెడ్డిపై ఎన్నికల దరఖాస్తు

ట్రిబ్యునల్‌లో కొట్టివేత

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 8: రాష్ట్ర ప్రణాళికల మంత్రి డా॥ చెన్నారెడ్డి ఎన్నికను సవాలుచేస్తూ వచ్చిన దరఖాస్తును ఏకవ్యక్తి ఎన్నికల న్యాయస్థానం (శ్రీ పి. శ్రీనివాసారావు) వారు కొట్టివేశారు.

1962 ఫిబ్రవరి 25 న తాండూరు నియోజకవర్గంనుంచి 251 ఓట్లు మెజారిటీతో రాష్ట్ర శాసనసభకు డా॥ చెన్నారెడ్డి ఎన్నిక అయినారు. ఆ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ ఎస్. చంద్రశేఖర్ అనే ఆయన, డా. చెన్నారెడ్డితో పోటీచేసి ఓడిపోయారు.

ఆ తర్వాత డా. చెన్నారెడ్డి ఎన్నికను సవాలుచేస్తూ ఆయనమీద అవినీతి ఆరోపణలు చేస్తూ శ్రీ చంద్రశేఖర్ ఎన్నికల దరఖాస్తు వేసుకున్నారు.

నేడు ఆ దరఖాస్తును కొట్టివేస్తూ ఎన్నికల ట్రిబ్యునల్‌వారు తమ తీర్పులో ఇట్లా పేర్కొన్నారు: "ప్రజా ప్రాతినిధ్య చట్టం 81 (3) సెక్షన్ ప్రకారం దరఖాస్తుదారుడు ఎన్నికల దరఖాస్తును "ఎలెక్టు" చేయించవలసివుంది. ఆయన అట్లా చేయలేదు. అందు

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం:

అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం: అధిష్ఠానవర్గం పట్టుదల

శ్రీమతి కృపలానీతో శాస్త్రి మంతనం: సామరస్యచర్చలపై నెహ్రూతో వర్తమానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8:

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గనిర్మాణం పూర్తిచెయ్యడంలో తాను చేస్తున్న సహాయంగురించి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఇష్టాగోష్ఠి సమావేశంలో విశదీకరించారు.

నేడిక్కడకువచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు. అనంతరం శ్రీ శాస్త్రి ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని పరిస్థితిని వివరించారు. బోర్డు సమావేశానికి శ్రీ నెహ్రూ హాజరుకాలేక పోయినారు.

పోటీవర్గం నాయకుడు శ్రీ కమ్లాపతి త్రిపాఠి లక్నోనుంచి తొమ్మిదవతేదీ బుధవారం యిక్కడకు వస్తున్నారు. శ్రీ శాస్త్రి శ్రీ త్రిపాఠీని, శ్రీమతి సుచేత కృపలానిని కలుసుకొని మధ్యవర్తిత్వకృషి కొనసాగిస్తారు. తొమ్మిదవతేదీ మధ్యాహ్నం పార్లమెంటరీ బోర్డు సమావేశం తిరిగి జరిగినప్పుడు శ్రీ శాస్త్రి తన మధ్యవర్తిత్వ కృషిని సింహావలోకనం చేస్తారు. ఆ మీదటనే అంతిమ నిర్ణయం జరుగుతుంది.

ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ నిర్మాణం విషయమై తాము పెట్టిన సూత్రాల సిద్ధాంతాలను పాటించి తీరవలసిందేనని పార్లమెంటరీ బోర్డు గట్టిపట్టు పట్టుతున్నదని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ప్రతినిధి ఒకరు నేడిక్కడ పేర్కొన్నారు.

దాని అర్థం ఏ సందర్భంలోనూ మంత్రివర్గ సభ్యులసంఖ్య 20 దాటరాదు; అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వుండాలి.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వుంటేనే ఇతర రాష్ట్రాలలో కూడా ఆ పద్ధతి అమలుకు అవకాశం వుంటుందని అధిష్ఠానవర్గం భావిస్తున్నది.

రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణానికి సంబంధించిన తాజా పరిణామాలుగురించి శ్రీమతి సుచేత శ్రీ ఎల్. బి. శాస్త్రికి విడిగా తెలియజేశారు.

అటు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంమంచి, ఇటు లెజిస్లేచర్ పార్టీలోని ఇరువర్గాలనుంచి ఒత్తిడి వుంటున్నందువల్ల తాను తోటి మంత్రులను ఎన్నుకోలేకుండా వున్నానని శ్రీమతి సుచేత ఇటీవల లక్నోలో చేసిన ప్రకటనగురించి ఆ సమావేశంలో ప్రస్తావించబడినట్లు తెలుస్తున్నది.

ఆ మే ప్రకటనపై అధిష్ఠానవర్గం వైఖరిని శ్రీ శాస్త్రి శ్రీమతి సుచేతకు తెలియజేశారు. అధిష్ఠానవర్గం కొంత తీవ్రవైఖరే అవలంబిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ సి. బి. గుప్తాకు కుడిభుజమనదగిన శ్రీ బనారసీదాస్‌తో శ్రీ శాస్త్రి సంభాషించారు.

శ్రీమతి సుచేత కృపలానితో పాటు ప్రయాణం చేసివచ్చిన శ్రీ గుప్త రాత్రి బాగా పొద్దుపోయేవరకు తన సహచరులతో చర్చిస్తూనే వున్నారు.

శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ బనారసీదాస్, శ్రీ మంగళప్రసాద్ శ్రీ గుప్తాను కలుసుకొన్నారు.

తమ తమ సంభాషణలు గురించి శ్రీమతి కృపలానీకాని శ్రీ ఎల్. బి. శాస్త్రికాని విలేఖరులకు ఏమీ చెప్పలేదు.

పోటీవర్గం మంత్రివర్గంలో చేరే అవకాశమేమైనా వుందా?" అనిప్రశ్నించగా "వేచిచూడవే ఆశించేము" అనిమాటకు ముఖ్యమంత్రి అన్నారు.

పోటీవర్గం వైఖరి

మంత్రివర్గంలో మొత్తం పార్టీకి ప్రాతినిధ్యం వుండాలని అధిష్ఠానవర్గం అభిలషిస్తున్నట్లు, శ్రీ ఎల్. బి. శాస్త్రి పునరుద్ఘాటించినప్పటికీ "అన్యాయ అసమ ప్రాతినిధ్యానికి మాత్రం తాము ఒప్పుకొనేదిలే"దని పోటీవర్గం చెబుతున్నట్లు తెలుస్తున్నది.

లెజిస్లేచర్ పార్టీలో తమబలం దృష్ట్యా మంత్రివర్గంలో కనీసం తొమ్మిది స్థానాలు తమకు వుండవలెనని వారిలో మంత్రులు ఐదుగురైనా వుండాలని పోటీవర్గం వాదిస్తున్నది.

పాటిల్ వ్యవహారం: మాజీ మంత్రుల పని

శ్రీ ఎస్. కె. పాటిల్ కలకత్తాలో చేసిన కొన్ని ప్రసంగాలు గురించి చర్చించాలని బోర్డు అభిలషించినట్లు తెలుస్తున్నది. శ్రీ పాటిల్ సభకు రానందున చర్చ వాయిదా పడింది.

రాజీనామాచేసిన మంత్రులకు కేటాయించదగు పనిగురించి కొద్దిసేపు చర్చించారు.

కాంగ్రెస్ మూలవిధానాలతో ఏకీభవించని వారికి ఏ రాష్ట్రంలోలేనివారే కాంగ్రెస్ ప్రభుత్వాల పని లక్ష్యంచేసేదని అన్నగించరాదనే అభిప్రాయం ప్రబలంగా వుంది.

అవినీతి ఆరోపణ

కాంగ్రెస్‌పార్టీకి చెందిన అవినీతి నిరోధక సంఘం నేడిక్కడ సమావేశమై గుజరాత్‌లో పేరొందిన ఒక కాంగ్రెస్ నాయకునిపై చెయ్యబడిన ఆరోపణల పరిశీలనకు ఉపక్రమించింది.

శ్రీయుతులు కె. కామరాజ్, మొరార్జీ దేశాయ్, జగ్‌జీవన్‌రామ్‌లు సభ్యులుగాగల ఈ సంఘం కొందరు కాంగ్రెస్ సభ్యులు అవినీతికి ఒడిగట్టినట్లు చెయ్యబడిన ఆరోపణలగురించి కూడా పరిశీలించి ఒకనివేదిక.

గుజరాత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమితి ఎన్నికలు జరిపే విషయంలో కమిటీవారు శ్రీ ప్రభుదాస్ పటేల్ సాక్ష్యం సేకరించింది.

ఆంధ్ర, మైసూర్, మధ్యప్రదేశ్‌లో అధికారంలోవున్న కొందరు కాంగ్రెస్‌వాదుల అవినీతి గురించి చెయ్యబడిన ఆరోపణలను కూడా కమిటీవారు పరిశీలించారు.

ఎవరిపైనైనా ఆరోపణలకు ప్రాతిపదిక కన్పిస్తే వారు తమ వైఖరిని పూర్తిగా వివరించేందుకు అవకాశమివ్వాలని కమిటీవారు అభిప్రాయపడ్డారు.

నేటి సమావేశంలోనే బోర్డు సభ్యులకు ఇదమిద్ధమైన పని కేటాయించడం గురించి, బోర్డు కార్యకలాపాలను ఒకమార్గంలో పెట్టడంగురించి, సంస్థను సువ్యవస్థం చెయ్యడంగురించికూడా చర్చించారు.

కాంగ్రెసునంతా వ్యవహారాల ఉపసంఘం రూపొందించిన కార్యక్రమం అమలుపై చర్చ నేటికి పూర్తికాలేదు. 10వ తేదీ సమావేశంలో చర్చ కొనసాగిస్తారు.

పార్టీలోని పార్లమెంటరీ విభాగం, సంస్థ విభాగం కృషిలో పొంతన వుండేందుకు, అధిష్ఠానవర్గంలో చించనవిధంగా, సమన్వయ సంఘాలను మద్రాసు,పశ్చిమబెంగాల్ ఏర్పాటు చేసినవి.

ఈ కమిటీలో ముఖ్యమంత్రి, మరియిద్దరు మంత్రులు, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు, ఆయన నామినేటు యిద్దరు, పార్లమెంటరీ బోర్డు ప్రతినిధి వుంటారు.

కాంగ్రెసు కార్యవర్గమూ, పార్లమెంటరీ బోర్డూ రేపు (నవంబరు 9వ తేదీ) సాయంకాలం సమావేశ మవుతున్నది.

నేటి సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకాక శ్రీయుతులు కామరాజ్ జగ్‌జీవన్‌రామ్, మొరార్జీదేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధి, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. కె. షా, శ్రీ జగన్నాథరావు చంద్రికి పాల్గొన్నారు.

శ్రీ సి. బి. గుప్తా శ్రీ అలగుర్సై శాస్త్రి రాజీనామా యివ్వాలని పట్టుబట్టడంతో గత జూలై ఆరంభంలో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో కల్లోలం ప్రారంభమైంది. తదనంతరం, శ్రీ సి. బి. గుప్తా కామరాజ్ పథకం ప్రకారం తన పదవికి రాజీనామా యిచ్చినారు.

ఢక్కాలో తుఫాను

9 మంది మరణం ఆస్తుల నష్టం

ఢక్కా, అక్టోబరు 8: నేటి ప్రాతఃకాలం బారిసాల్ జిల్లాలో గంటకు 100 మైళ్ల వేగంతో వీచిన తుఫాను తాకిడికి ఇప్పటికి 9 మంది మరణించారు. చాలామంది గాయపడ్డారు.

కీర్తనఖోలా నదిలో ఒక పరుకుల స్టీమరు చిన్నపడవలు మునిగిపోయాయి.

పర్యుషావులకు చాలానష్టం సంభవించింది. బారిసాల్ పట్టణ పరిసర గ్రామాలలో 75 శాతం ఇండ్లు కూలిపోయాయి. ఇటీవల జర్మనీనుంచి తెప్పించిన ఆరు పర్యేలాంచీలు కూడా దెబ్బతిన్నాయి.

ఆస్తినష్టం చాలా వివరీతంగా వుంటుందని భావిస్తున్నారు.

పాఠ్యపుస్తకాల అమ్మకం, సంపిణీ

ఇతర రాష్ట్రాలలో పద్ధతుల పరిశీలన

హైదరాబాదు, అక్టోబర్ 8: జాతీయం చేయబడిన పాఠ్యపుస్తకాల అమ్మకం, సంపిణీలకు సంబంధించిన పద్ధతులు ఇతర రాష్ట్రాలలో ఎట్లా కొనసాగుతున్నదీ పరిశీలించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రచురణ సంఘంవారు నిశ్చయించుకున్నారు.

అంతేగాక పైస్థాయిలో ప్రచురణకర్తలు వేసే గ్రంథాలను ఏ విధంగా నిర్ణయిస్తున్నదీ, వాటికి సంబంధించి ఎటువంటి సిఫార్సులు చేయబడుతున్నదీ గూడా వీరు ఆరాష్ట్రాలలో పరిశీలన జరుపుతారు.

ఈ పరిశీలన జరిపేందుకు ఈ సంఘంవారు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ప్రభుత్వం పిరి ఈ నిర్ణయాన్ని ఆమోదించింది. ఈ ఉపసంఘం సభ్యులలో ఇద్దరిని శ్రీ నవాజ్ హసన్ రజ్వా, ఎస్. నారాయణరావులను, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకుపోయి, అక్కడ ఇందుకు సంబంధించిన వ్యవహారాలను పరిశీలించి రావలసిందిగా ఆదేశించింది.

కాన్పూరులో అత్యవసర పరిస్థితి అమలు

సమ్మె పర్యవసానం: విద్యుత్ సరఫరాలో విషమస్థితి

లక్నో, అక్టోబరు 8: ఉత్తరప్రదేశ్ గవర్నర్ నేటినుండి నవంబరు 15వరకు కాన్పూర్‌లో అత్యవసరపరిస్థితి ప్రకటించారు. కాన్పూరులో అత్యవసర ఉద్యోగశాఖల సిబ్బంది సమ్మె చేస్తున్నట్టు ప్రకటనచేసి నందున వారి చర్యను తీసుకున్నారు. ఈ అత్యవసరపరిస్థితిసమయంలో ఈ శాఖల సిబ్బంది సభ్యులెవరూ తమపనులకు హాజరుకాకపోవటం, పనులను నిర్వర్తించకపోవటం నిషిద్ధం.

వైద్య, ప్రజారోగ్యశాఖ, వాటర్‌వర్క్స్, మెకానికల్ ఇంజనీరింగుశాఖలు, విద్యుత్ సరఫరాశాఖ, కాన్పూరు నగరమహాపాలిక తాలూకు రవాణాశాఖ సిబ్బంది, కొంతమంది ఊడ్చేవారు సమ్మె చేయబోతున్నట్టు ప్రకటించారని ప్రభుత్వ ప్రకటన తెల్పింది. కొంతమంది అప్పుడే సమ్మెను ప్రారంభించారు. తతిమా అంతురూకూడా సమ్మెను ప్రారంభిస్తే నగర పారిశుద్ధ్యం దెబ్బతిని, అంటురోగాలు వ్యాపిస్తాయని ప్రభుత్వం భయపడుతున్నది. అందువల్ల ఈ చర్యను తీసుకున్నది.

విద్యుత్ సరఫరాలో విషమపరిస్థితి

కాన్పూర్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా బంద్ కావటంతో లక్షమంది పనిచేసే ఫ్యాక్టరీలు పనిలేకుండా పడిఉన్నాయి. ఈ పరిస్థితి నిర్పడి నేటికి రెండవరోజు. మామూలుగా రోజుకు 65,000 కి. వా. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేస్తారు. అలాంటిది ఈరోజు ఉత్పత్తి 14,000 కి. వా. గంగానది నీటిమట్టం పెరుగుతగతిని పడిపోయినందున విద్యుత్కేంద్రానికి నీటిని సరఫరాచేసే కాలువ పట్టిపోయింది. అధికారులు ఈ కాలువనిప్పుడు లోతుగా త్రవ్విస్తున్నారు. 3000 మంది ఈ త్రవ్వకంలో పనిచేస్తున్నారు. సాయంత్రపు షిఫ్టులో సుమారు 6000 మంది కార్మికులచేత పని చేయించటానికి అధికారులు సంకల్పిస్తున్నారు.

యు. పి. సమాచార కార్యదర్శి శ్రీ బి. ఎల్. చాక్ నేడు కాన్పూర్ సందర్శించి లక్నో వెళ్ళారు. లక్నోలో పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ వారు గతంలోకన్నా ఇప్పుడు ఏర్పడిన పరిస్థితి తీవ్రంగా ఉన్నదని తెల్పారు. మూడు, నాలుగురోజుల్లో పరిస్థితి చక్కబడవచ్చునని ఇంజనీర్లు చెప్పినట్టు వారు వెల్లడిచేశారు.

పాకిస్తాన్ కొత్త హైకమిషనర్ శ్రీ ఆర్షెద్ హుస్సేన్ మెన్న 5-న ఢిల్లీ చేరారు; భారత ఉద్యోగి శ్రీ ఎ. ఎన్. డి. హక్సార్ వారికి విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు.

టి. బి. సీళ్ళ అమ్మకానికి ప్రధాని నెహ్రూ అక్టోబరు 2-న ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం: ప్రధాని 200 సీళ్ళు కొన్నారు.

కొత్తగూడెం ధర్మల్ కేంద్రం విస్తరణ

కేంద్రం మంజూరు: నాల్గవ ప్రణాళిక నాటికి ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 8: కేంద్ర జల విద్యుత్ శాఖవారు దేశంలో 7 లక్షల 15 వేల కిలోవాట్లవిద్యుచ్ఛక్తిని అదనంగా ఉత్పత్తిచేసేందుకు వీలుగా 5 కొత్త విద్యుత్ పథకాలను మంజూరు చేసినట్లు రూఢిగా తెలియవస్తున్నది. వీనిలో కొత్తగూడెం ధర్మల్ కేంద్రం విస్తరణ కార్యక్రమం గూడా వుంది. ఇవి అన్నీ నాల్గవ ప్రణాళికలో ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.

నాల్గవ ప్రణాళిక ప్రారంభంలో విద్యుచ్ఛక్తి అవసరాలకు, సరఫరాకు మధ్య ఎటువంటి ఆ సమస్థితి ఏర్పడకుండా చూచుకునేందుకు వీలుగా ఈ పథకాలు మంజూరుచేయబడినట్లు తెలుస్తున్నది.

ఈ మంజూరైన పథకాలు ఇవి: (1) కొత్తగూడెం ధర్మల్‌కేంద్రం విస్తరణ—ఆంధ్రప్రదేశ్ 2×60 ఎం. డబ్ల్యు—120 ఎం. డబ్ల్యు.

(2) కొడయార్ జలవిద్యుత్ కేంద్రం—మద్రాసురాష్ట్రం—1×30 ఎం. డబ్ల్యు; 1×45 ఎం. డబ్ల్యు—75 ఎం. డబ్ల్యు.

(3) దువరాల్ కేంద్రం విస్తరణ—2×125 ఎం, డబ్ల్యు—250 ఎం. డబ్ల్యు.

(4) హాడ్డు వాగంజ్ ధర్మల్ కేంద్రం—యు. పి—2×60 ఎం. డబ్ల్యు—120 ఎం. డబ్ల్యు.

(5) దుర్గాపూర్ ధర్మల్‌కేంద్రం విస్తరణ—పశ్చిమబెంగాల్—1×150 ఎం.డబ్ల్యు 150 ఎం. డబ్ల్యు.

రష్యానుంచి టర్బైన్‌లు

ఇది ఇట్లావుండగా దేశంలో మరో 4 లక్షల 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసుకోగలందుకు వీలుగా 1964 నాటికి 9 టర్బైన్‌ల భారత్‌కు రష్యాసరఫరాచేయబోతున్నది. ఇందులో ఒకటర్బైన్‌ను మద్రప్రదేశ్‌లోని కోబ్రాధర్మల్ కర్మాగారంలో తెప్పిస్తారు. రష్యా సహాయంతోనే ఈ ధర్మల్ కేంద్రం నిర్మాణం సాగుతున్నదీ.

మిగిలిన ఎనిమిదింటిని వచ్చేనంవత్సరంలో రష్యాబారత్‌కు అందజేస్తుంది. ఇందులో రెండు మధ్యప్రదేశ్‌కు; మూడు బీహార్‌కు, రెండు ఉత్తరప్రదేశ్‌కు, ఒకటి మద్రాసుకు ఉద్దిష్టమైనాయి.

యుగోస్లావియాపై చైనా దుష్ప్రచారం

కరపత్రం పంపిణీ: భారత్ అధిక్షేపణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: యుగోస్లావియాపై విరుద్ధప్రచారం సాగించే ఒక కరపత్రాన్ని చైనా దౌత్యప్రతినిధివర్గ కార్యాలయం సంచిపెట్టివందుకు విదేశాంగ వ్యవహారాలశాఖ నేడు ఢిల్లీలోని చైనా రాయబారి కార్యాలయం వ్యవహర్తను తమ కార్యాలయానికి రప్పించింది.

చైనా సంచిపెట్టిన కరపత్రంపేరు 'యుగోస్లావియా సోషలిస్టు దేశమేనా?' మిత్రత్రయంపై, ఆ రాజ్యాధిపతిపై ఈవిధంగా విమర్శచేయటం తగదనే అంశాన్ని చైనా రాయబారివృష్టికి తెచ్చినట్టు విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి ఒకరు వెల్లడిచేశారు.

ఆంధ్రకాంగ్రెస్‌వాదులపై అవినీతి ఆరోపణలు

ఉపసంఘం చర్చ: దర్యాప్తుపద్ధతికి సూత్రాలు ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ఆంధ్ర,బీహారు,మధ్యప్రదేశ్, రాజస్థాన్, మైసూరు, గుజరాత్, కాంగ్రెసువాదులపై వచ్చిన అవినీతి ఆరోపణలను కాంగ్రెసు అవినీతి దర్యాప్తు సంఘం నేడు పరిశీలించింది.

శ్రీ కామరాజ్, శ్రీ మొరార్జీ, శ్రీ జగజీవన్‌రాం ఈ సమావేశంలో పాల్గొన్నారు. పంజాబ్, కేరళ విషయమై శ్రీ నెహ్రూ స్వయంగా పరిశీలిస్తున్నందున వాటి గురించి ఈ సంఘం విచారించలేదు. వీటివిషయంలో అనుసరించదగు పద్ధతిని రూపొందించింది. ఫిర్యాదు చేసేవారు జగుసాక్ష్యమిస్తే అదినమ్మదగినదేనని సంఘం అభిప్రాయపడితే అప్పుడు అవతలివక్షంవానికి సంజాయిషీ ఇచ్చుకునే అవకాశాన్ని కలిగిస్తుంది. ఆపిదప దర్యాప్తు చేస్తుంది. ఫిర్యాదుకు ప్రాథమిక అవకాశం కూడాలేదనితోస్తే అది దాఖలు చేసుకోనిస్తారు. అసలది తప్పుడు ఫిర్యాదులనితోస్తే, ఫిర్యాదు చేసిన వారిపై చర్య తీసుకుంటారు. కాంగ్రెసేతరులు ఫిర్యాదుచేస్తే వారిపైచట్టరీత్యా చర్య తీసుకుంటేందుకు కాంగ్రెసు వాదులకు అనుమతినిస్తారు.

ఇతర రాష్ట్రాలనుంచి ఎచ్చిన ఫిర్యాదులను 10వ తేదీ సమావేశంలో వివరిస్తారు.

ఆర్. కె. నెహ్రూతో రష్యా రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: రష్యా రాయబారి శ్రీ ఐ. ఏ. బెనిడిక్టోవ్ నేడు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూను కలుసుకున్నారు. రుమేనియా రాయబారి శ్రీ హోరాటియా బయాన్‌కూ కూడా వారిని కలుసుకున్నారు.

బ్రిటిష్ ప్రధానికి అనారోగ్యం

గురువారం శస్త్రచికిత్స

లండన్, అక్టోబర్ 9. బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌కు అనారోగ్యంగా వున్నందువల్ల ఆయన్ను నిన్న ఆస్పత్రిలో చేర్చారు. ఆయనకు శస్త్రచికిత్సజరగవలసివుంది. అది గురువారంనాడు జరగవచ్చునని అనుకుంటున్నారు.

ఇందు మూలంగా ఆయన కొన్నివారాల పాటు విశ్రాంతి తీసుకోవలసి వుంటుంది గనుక ఆయన స్థానే ఆకాలంలో ప్రధానమంత్రిగా శ్రీ ఆర్. ఏ. బట్లర్ ప్రధాని కార్యక్రమాలను నిర్వహిస్తారు.

విషాహారం: ఇద్దరి మృతి

4 గురికి అస్వస్థత

త్రిచూర్, అక్టోబర్ 8: ఇటీవలి నవీ పంట్లోవున్న పదకచేరిలో ఆహారకిట్టి జరిగి నట్టు అనుమానింపబడుతున్న కారణంతో, ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో నలుగురిని ఆస్పత్రిలో చేర్చారు.

వీరంతా ఒకేకుటుంబానికిచెందిన వ్యక్తులు. వారు చెడిపోయినమటంకాలు తిన్నారని, తిన్న వెంటనే అస్వస్థులైనారని తెలుస్తున్నది. ఆస్పత్రిలో చేర్చబడినవారు కోలుకుంటున్నారు.

మద్రాస్, అక్టోబరు 7: రాజ్యాంగం 16వ సవరణబిల్లు క్రింద మద్రాస్ ప్రభుత్వము త్వరలో, పేర్పాటువ్యవహారమును అరికట్టుటకు శాసనము చేయనున్నట్లు తెలుస్తున్నది. వచ్చేనెల మూడవవారంలో ప్రారంభంగానున్న శాసనసభ సమావేశములో బిల్లును ప్రతిపాదించవలసివారు.

చైనా శాస్త్రజ్ఞునికి రష్యా ఆశ్రయం

టోక్యోలోని సోవియట్ దౌత్యకార్యాలయం చర్య

టోక్యో, అక్టోబర్ 7: ప్రస్తుతం జపాన్ పర్యటిస్తున్న కమ్యూనిస్టు చైనా శాస్త్రజ్ఞుడు యిక్కడి సోవియట్ రాయబార కార్యాలయానికివచ్చి ఆశ్రయం కోరారు.

చమురు యంత్రాలకు సంబంధించిన ఇక చైనాబృందంలో ఇక్కడికి వచ్చిన యీ చైనా శాస్త్రజ్ఞుడు, నిన్న, పాలస్ హోటల్‌లోని తన గదిని వదిలిపెట్టిన తరువాత మళ్ళీ ఆయన వత్తాచిక్కలేదు. ఆయనపేరు చౌకాంగ్‌చింగ్ వయస్సు 44 సంవత్సరాలు.

చైనాబృందంవారు, జపాన్ విదేశాంగశాఖను విచారించగా చౌకాంగ్‌చింగ్. సోవియట్ రాయబార కార్యాలయానికి వెళ్ళి ఆశ్రయం కోరారని తెలియవచ్చింది.

చైనాదుబాసీ అరెస్టు

టోక్యో, అక్టోబరు 8: కమ్యూనిస్టు చైనా తైవాన్ ప్రదేశం వెంటనిన దుబాసీ శ్రీ చౌకాంగ్‌చింగ్‌ను నేటి ఉదయం జపాన్ దౌత్యపరినిధిమండలం జపాన్ పోలీసులు అప్పగించింది. నిన్న రాత్రి చౌ జపాన్ దౌత్యపరినిధిమండలాన్ని ఆశ్రయం కోరారు. నిన్నటివరకూ చౌ జపాన్‌లో ఉండవలసిన గడువు తీరిపోయింది.

ప్రత్యేక ప్రాముఖ్యతకల విషయాలు

ఈ క్రింది యథార్థ విషయాలు ముందు ఆలోచనకల ప్రతి భారతీయునికీ ముఖ్యమైనవి. అవి మీకూ. మీ కుటుంబానికికూడా చాలా ముఖ్యమైనవి. ఎందుచేతనంటే చైనీయుల దురాక్రమణ నుండి మన దేశాన్ని రక్షించుకొనడము పైననే మన దేశ ప్రజల భవిష్యత్తు ఆధారపడి వుంది. మనది శాంతిప్రియమైన దేశము, మన ప్రజలు శాంతిప్రియులు. అయినా, పరాయి దురాక్రమణకు ఎన్నడూ మనం తలవంచము.

చైనీయుల వలని ఉపద్రవం

యుద్ధ రంగములో పోరాటం విలిబపోయినా, మన సరిహద్దులలో చైనీయుల దురాక్రమణ కొనసాగుతూనే వుంది. చైనీయులు లదాఖ్‌లో ఇంకా 14,000 చదరపు మైళ్ళ భారత భూభాగాన్ని అన్యాయముగా ఆక్రమించుకొని, మన సరిహద్దులలో తమ సైన్యాలను పెద్దపెట్టున సమీకరిస్తూన్నారు. మన దేశమునుండి ఆఖరి దురాక్రమణదారుని తరిమివేసేవరకూ విశ్రమించమని మనం తిరిగి ప్రతిజ్ఞ చేద్దాం.

వెల్లివిరిసిన ప్రజోత్సాహం

మన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ దేశ రక్షణ నిధిని ప్రారంభించినప్పుడు తరతమ భేదాలను మరచి ప్రజలందరూ సమధికోత్సాహముతో ముందుకు వచ్చారు. ఇది బ్రహ్మాండముగా విజయవంతమైంది.

స్వాతంత్ర్య పరిరక్షణకు ఎంతటి త్యాగాలైనా పెద్దవికావనే ఉద్దేశ్యముతో మనం ఉదారముగా .... హృదయపూర్వకముగా విరాళాలిచ్చాము.

స్థిర నిశ్చయము

మన స్వాతంత్ర్యానికి ఆపద తొలగిపోయేవరకూ విరాళాలను ఇస్తూనే వుంటామని ఒక స్థిర నిశ్చయము చేసుకొందాము. బలగాలాన్ని ఇద్దాము.

రేపు మన సుందరమూ ఇనుప సంకెళ్ళలో చిక్కుకోవలసి వస్తే ఈనాడు మనం బంగారపు గాజులు ధరించడంవల్ల ప్రయోజనం ఏముంటుంది? ధనాన్ని విరాళంగా ఇద్దాం. దీని వలన మన రక్షణ శక్తి పెంపొందుతుంది.

ఇవ్వడానికి మూడు ముఖ్య కారణాలు

1. మీ భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తు సురక్షితముగా వుండాలంటే విరాళాలివ్వండి.

2. మీ మాతృదేశపు సరిహద్దుల రక్షణకి విరాళాలివ్వండి.

3. భారతదేశములోను, ప్రపంచములోను శాంతి నెలకొనడానికి విరాళాలివ్వండి.

వీటిని గురించి యోచించండి

మన బాధ్యతను విస్మరించి మన గౌరవాన్ని మంటపాలు చేసుకొంటామా? మనకోసం మన జవాన్లు ప్రాణాలను అర్పిస్తూంటే చూస్తూ ఊరుకొంటామా? ఈనాడు మనం స్వార్థపరులమై మనకేమని చూస్తూవుంటే—మనం అమూల్యమైనవని భావించే వాటిని రేపు మనకు దక్కనిస్తారా? స్వార్థానికి దేశాన్ని, దురాశకు ధైర్యాన్ని, ఆస్తికోసం స్వాతంత్ర్యాన్ని బలిచేయడం న్యాయమేనా?

బాగా ఆలోచించండి

దేశ రక్షణ కృషిలో పాల్గొనండి

DA 63/F 14

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ బహుళ అష్టమి
1963 సం॥ అక్టోబరు 10 గురువారం
గురు అష్టమి ప॥ 12-27; పునర్వసు రా॥ 8-24; వర్జ్యం ప॥ 8-32 ల 10-7 కు; దుర్ముహూర్తం తె॥ 4-30 ల॥ నవమి అక్టోబరు 11 శుక్రవారం శుభ నవమి ప॥ 11-53; పుష్యమి రా॥ 8-42; శేషదుర్యోగం 6-7 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
వారులకు నవి సేయకునికి
వరయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆశ్వయుజ
బహుళ అష్టమి
గురువారం

నాసర్ యత్నం

భారత చైనా సరిహద్దువివాదంపై కొలంబో రాజ్యాల మధ్య తిరిగి సంచలనం ప్రారంభమైంది. సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ క్రితం వారం-అంటే అక్టోబర్ 2 న కైరోలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, కొలంబో రాజ్యాలు తమ ప్రతిపాదనలను చైనాచేత ఆమోదింపచేయడానికి మళ్లీ ప్రయత్నించాలని సూచించారు; ఆ తరువాత ఘనా అధ్యక్షుడు శ్రీ నుక్రుమా, భారత చైనాల తగాదాను శాంతియుతంగా పరిష్కరించడానికి సరికొత్త సమాలోచనలు జరపాలని, ఈసారి సమావేశం తమ దేశపు రాజధానియైన అక్రాలో జరగాలని కొలంబో రాజ్యాలకు వ్రాసినట్లు తెలిసింది. సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో గురువారంనాడు కైరో చేరుకున్నది. శ్రీమతి సిరిమావో శ్రీ నాసర్‌లు చైనా భారత వివాదాన్ని చర్చించనున్నారు. తమ ఉభయులూ ఈసమస్యా పరిష్కారానికి మరో ప్రయత్నం చేయవలసిన సమయం ఆలోచిస్తామని శ్రీ నాసర్ వెల్లడిచేశారు.

ఇట్లా సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఘనా, సింహళాలు గట్టిగా పూనుకున్నందున త్వరలో మళ్లీ కొలంబో రాజ్యాల సమావేశం జరిగేట్లుగానే కన్పిస్తోంది. కొలంబో రాజ్యాల తొలి సమావేశం క్రితంసంవత్సరం డిసెంబర్‌లో జరిగింది. ఏకగ్రీవంగా తమ ప్రతిపాదనలను రూపొందిస్తూ చేసిన తీర్మానంలో ఆ ప్రతిపాదనలను భారత చైనాలు ఆమోదించేటట్లూ, ఉభయదేశాల వివాదం సమరసంగా పరిష్కారమయ్యేవరకూ ఎల్లప్పుడు సమావేశమవ్వాలనీ, తమకు కృషిని కొనసాగిస్తామని కొలంబో రాజ్యాలు స్పష్టంచేశాయి. కాని తమ ప్రతిపాదనలను చైనా తిరస్కరించినా, వివాదం ఒకే దారికి వచ్చే స్థితిలో లేకున్నా ఈ 10 నెలలుగా కొలంబో రాజ్యాల సమావేశం జరగనే లేదు. ఇన్నాళ్లూ ఈ వివాదం మరుగున పడ్డట్లుగా ఉపేక్షించినప్పుడు హఠాత్తుగా సమావేశాలు మొదలు పెట్టడానికి కారణ మేమైనా ఉందా? ఇంతకు అంతరంగిక సమస్యలు తీవ్రమవుతున్నాయని అని ఒప్పుకోవడానికి, ఇక చైనా విషయానికి వస్తే, వివాదం విషయంలో ఏ రాజీ కుదిరిందో ఆ విధంగా ఆ రాజీ ప్రకారం చర్చలు జరపడానికి ఆ రాజ్యాలు సిద్ధంగా ఉన్నాయోమాడాలి.

పోచంపాడు ప్రాజెక్టు: ప్రభుత్వం అశ్రద్ధ

హయగ్రీవాచారి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టో 8: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి నేడు నిర్మాణం చురుకుగా సాగే నిమిత్తము పోచంపాడు ప్రాజక్టుకు వర్తమాన సంవత్సరానికి కనీసము రెండు కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజక్టులకు సమాన ప్రాధాన్యము ఇవ్వాలని ఈ సంవత్సరం బడ్జెటులో కేటాయించిన రు 25 లక్షలు ఎంతమాత్రము సరిపోవని పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన చెప్పారు.

"పోచంపాడు ప్రాజక్టు నిర్మాణము మందకొడిగా సాగుతోంది. ఎంతమాత్రం తృప్తికరముగా లేదు. పని శీఘ్రంగా సాగుటకు తగినంత ధనము సమకూర్చడము అవసరం. ఈ సంవత్సరానికి కనీసము రు 2 కోట్లు అయినా వుండాలి. ఈ మొత్తమును వెచ్చించడానికి ప్రాజక్టు అధికార్లు శక్తివంచనలేకుండా కృషి చేయగలరని అనుకున్నాను" అని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలంగాణా మిగులు రు 22.70 కోట్లనుండి తెలంగాణాలోని వివిధ పథకాలకు ఆదనముగా రు 9.80 కోట్లు ప్రభుత్వముచేత విడుదల చేయించగలిగినా అని చెప్పారు.

ఇందులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇచ్చిన రు 3 కోట్లు రిజర్వు బ్యాంకు నందు పెట్టబడి పెట్టినట్లు దానిమీద సాలీనా వచ్చే రు12 లక్షలను విశ్వవిద్యాలయానికి జమకట్టుతున్నట్లు ఆయన తెలియజేశారు.

తెలంగాణా మిగులునుండి ఆదనముగా రు 5-50 కోట్లు విడుదలచేసే విషయం ప్రభుత్వంవారి పరిశీలనలో వుందని అన్నారు.

నైజాం స్టేట్‌రైల్వే తాలూకు రు 6 కోట్లు రైల్వేబోర్డువారు నిల్వ వున్నట్లు ఈ మొత్తము తెలంగాణా అభివృద్ధికి వినియోగము లయ్యేందుకుగాను ప్రాంతీయ సంఘం కృషి చేస్తున్నదని శ్రీహయగ్రీవాచారి చెప్పదించారు.

వర్తమాన సంవత్సరం గ్రామీణ విద్యుత్ పథకాలకు ప్రాధాన్యము ఇవ్వబడుతున్నట్లు ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు తెలియజేశారు.

తెలంగాణా మిగులునుండి ఆదనముగా రు 5-50 కోట్లు విడుదలచేసే విషయం ప్రభుత్వంవారి పరిశీలనలో వుందని అన్నారు.

నైజాం స్టేట్‌రైల్వే తాలూకు రు 6 కోట్లు రైల్వేబోర్డువారు నిల్వ వున్నట్లు ఈ మొత్తము తెలంగాణా అభివృద్ధికి వినియోగము లయ్యేందుకుగాను ప్రాంతీయ సంఘం కృషి చేస్తున్నదని శ్రీహయగ్రీవాచారి చెప్పదించారు.

వర్తమాన సంవత్సరం గ్రామీణ విద్యుత్ పథకాలకు ప్రాధాన్యము ఇవ్వబడుతున్నట్లు ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు తెలియజేశారు.

శ్రీ మైకేల్ స్కాట్
భారతదేశంలో బ్రిటిష్ సమాచార శాఖ కొత్త డైరెక్టర్.

సాయుధబల సిబ్బంది సాహసకృత్యాలు

రాష్ట్రపతిచే వీరపతకప్రదానం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: చైనాదండయాత్ర సందర్భంలో విశేష శౌర్యప్రతాపాలను ప్రదర్శించినందుకూ, నాగభూమి, గోవా, కాంగోలలో విశిష్ట సేవ చేసినందుకూ సాయుధబలాలకుచెందిన 49 మందికి నిన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్ పతకప్రదానం చేశారు.

ఈ పతకాలలో 20 మృతి చెందినవారికి లభించాయి. వారి అప్తబంధువులు వాటిని స్వీకరించారు: 3 ప్రథమశ్రేణి విశిష్ట సేవా పతకాలూ, 8 మహావీర చక్రాలు, 4 ద్వితీయ శ్రేణి అశోక చక్రాలూ, 5 ద్వితీయశ్రేణి మిశిష్టసేవా పతకాలూ, 22 వీరచక్రాలు, 7 తృతీయశ్రేణి అశోక చక్రాలూ ఇవ్వబడినాయి.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ పతక ప్రదానోత్సవానికి ఉపరాష్ట్రపతి జకీర్ హుసేన్, ప్రధానమంత్రి నెహ్రూ, లోక్‌సభ సభాపతి పాటుకుంటిగ్, రక్షణమంత్రి వై. బి. చవాన్. ఇతర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, త్రివిధ సాయుధబలాలా అధిపతులు ఉన్నత పౌర మైనిక ఉద్యోగులూహాజరైనారు. రక్షణశాఖ కార్యదర్శి సి. వి. ఆర్. రావు పతకాలు లభించినవారిపేర్లను చదివి, వారి పేరలను పేర్కొన్నారు. కార్యక్రమం ఆద్యంతాలలో జాతీయగీతం ఆలపించబడింది.

దరిమిలాను రాష్ట్రపతిపతకాలు స్వీకరించిన వారికి, ఆహూతులకూ విందుచేశారు.

ప్రథమశ్రేణి విశిష్టసేవా పతకం పొందినవారిలో మేజర్ జనరల్ మహీంద్రసింగ్ ప్రధానియా మేజర్ జనరల్ రవీంద్‌సింగ్ గాడీవాల్ వున్నారు. వీరిలో మొదటివారికి నాగభూమిలో సైనిక కార్యకలాపాల నిర్వహణలో సామర్థ్యం చూపినందుకు ఈపతకం లభించింది. రెండవ వారికి లడక్‌లో సమయోచితంగా ప్రవర్తించి, స్వప్రయత్నం ద్వారా విలువైన సమాచారం సంపాదించి. అగ్రస్థానాలు చేరుకొన్నందుకు తోడ్పడినందుకూ, చైనా పెద్ద పెట్టున దండయాత్రలు సాగించినా లడక్‌లో పరిస్థితిని స్థిమిత పరిచినందుకూ ఈపతకం లభించింది. వీరిరువురూ పతకాలను స్వీకరించినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఈ శ్రేణిలో మూడవ పతకం, అస్సాం, నాగాలాండ్ ప్రాంతాలలో ఉగ్రవాదులు, అల్మోడాలో కూడా తెక్కచేయక, విమానం ద్వారా సామగ్రులు చేరవేసిన ఏర్‌లైఫ్ మార్షల్ కన్వార్ జస్వంత్‌సింగ్‌కు లభించింది. ఆయన తరుపున ఆయన భార్య ఆపతకాన్ని స్వీకరించారు.

కృష్ణగుంటూరుజిల్లాల్లో చిన్ననీటి వనరులు

ఈ ఏడు 68½ లక్షల కేటాయింపు: మరో 35 పథకాల పరిశీలన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 9.

1963-64 ఆర్థిక సంవత్సరానికి చిన్న నీటి వనరుల పథకాలకు కృష్ణా జిల్లాకు రు 33 లక్షల 46 వేలు, గుంటూరు జిల్లాకు రు 35 లక్షలు బడ్జెట్‌లో కేటాయించినట్లు విజయవాడ సర్కిల్ పి.డబ్ల్యు.డి సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎన్. సుబ్బారావు తెలిపారు.

గత జూన్‌మాసంనుంచి కృష్ణాజిల్లాలో ఆరు పథకాలను, గుంటూరుజిల్లాలో 8 పథకాలను ప్రారంభించినట్లుకూడా ఆయన చెప్పారు. కృష్ణాజిల్లాలోని పథకాలకు రు 11 లక్షల 5 వేలు, గుంటూరులో వాటికి రు 34 లక్షలు అంచనా వేశారు.

కృష్ణాజిల్లాకు సంబంధించి రు 33¼ లక్షలు ఖర్చులో 21 పథకాలు, గుంటూరు జిల్లాలో రు 42 లక్షల ఖర్చులో 14 పథకాలు పరిశీలనలో ఉన్నట్లు శ్రీ సుబ్బారావు చెప్పడించారు.

కృష్ణాజిల్లాలో ఎంతో క్రింది విస్తరిత పథకం పథకాలు చాలవరకు పూర్తయినట్లు కూడా ఇంజనీరు తెలిపారు.

	ఖర్చు అంచనా రు.	సాగు లక్ష్యం భూమి	ఇంతవరకు సాగుకువచ్చినది
విజయవాడి తాలూకా			
ముగపాడు వద్ద కొత్త చెరువు	401 వేలు	333	250
దుగ్గిరపాడుదగ్గర కోనాయగుండి కొత్తచెరువు	4,82,480	500	250
కొత్త జాపూడి చెరువు	590 వేలు	732	650
వెంకటాపురం చెరువు	106 వేలు	150	57
చంద్రగూడెం వద్ద కొండ వాగుకు రిజార్వాయరు	1099 వేలు	965	800
పొందుగుల వద్ద పంగిడి వాగుపై రిజార్వాయరు	988 వేలు	830	500
కాటవరం వద్ద ఎల్. ఎఫ్. చెరువు	31050	100	—
నందిగామ తాలూకా			
గొల్లెముక్కల వద్ద అబ్బిరాజు చెరువు	314624	436	180
దాచవరం చెరువు	115 వేలు	142	పని మధ్యలో సాగుతోంది
బ్రహ్మాభోట్లపాలెం ఆనకట్ట	28,100	100	—
లిరువూరు తాలూకా			
కదువ వద్ద ఓటేటి చెరువు	107800	297	150
రెడ్డిగూడెం వద్ద మూలవాగు చెరువుపథకం	180400	229	220
కోటపాడు చిన్నపేట నీటిపథకం కల్వ పథకం	773,850	1500	334
కోడూరు వద్ద యివ్వంవాగుపై ఆనకట్ట	752 వేలు	1500	860
నూజివీడు తాలూకా			
ముసునూరు వద్ద నల్లచెరువు	142 వేలు	1034	1034

అమెరికాలో: వర్ణజాతి విప్లవం

శ్రీ ఫెలిక్స్ గ్రోస్

ఇటీవల అలబామా రాష్ట్రానికి చెందిన బర్మింగ్‌హామ్‌లో నల్లజాతి విప్లవం చెలరేగింది. దీనివల్ల ఎంతో దారుణమయిన హింసాకాండ బయలుదేరింది. దీనినిబట్టి అమెరికాలో దక్షిణ రాష్ట్రాలు ప్రస్తురం ప్రారంభించిన సత్వర సాంఘిక సంస్కరణం కనుకూలంగా ఉన్నాయా ? లేవా ? అన్న సందేహం కలిగింది.

ఇటీవల సెప్టెంబరులో ఈ విషయంలో జరిపిన సత్వర ప్రజాభిప్రాయ సేకరణంవల్ల ఒక విషయం స్పష్టపడింది. దక్షిణాది రాష్ట్రాలలో తెల్ల జనాభాలో నూటికి 75 గురు కెన్నెడీ ప్రభుత్వం జాతి సమ్మేళన కార్యక్రమం బాగా ఎక్కువ తొందరగాఅమలుపరుస్తున్నదనే అభిప్రాయపడుతున్నారు

ఇటీవల జరిగిన హింసాకాండవల్ల, సత్వర ప్రజాభిప్రాయ సేకరణంవల్ల దక్షిణాది రాష్ట్రాలవారు నిజంగా జాతి సమ్మేళనానికి జాతి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నారా? దక్షిణాది రాష్ట్రాలలో ఉన్నవారంతా జాతి పురోగతికి అడ్డు తగులుతున్నారా ? అన్న ప్రశ్నలు బయలుదేరుతున్నాయి.

వీటికి సరి అయిన సమాధానా లివ్వాలంటే రెండు విషయాలు జాగ్రత్తగా పరిశీలించాలి. దక్షిణాదిలో అంతటా ఒకే విధమయిన ప్రజాభిప్రాయం లేదు. ఆ రాష్ట్రాలవారంతా ఒకే తరహా మనుష్యులు కారు. అదీగాక దక్షిణాది రాష్ట్రాలవారందరికీ నీగ్రోలపట్ల దురభిప్రాయా లేర్పడలేదు. జాతినిబట్టి తాము గొప్పవార మనుకున్నవారయినా ఇటీవల అలబామాలో జరిగిన హింసాకాండల వంటి వ్యతిరేక దౌర్జన్య చర్యలు ప్రారంభించడాని కిష్టపడడంలేదు.

ఈమధ్య నీగ్రోల పట్ల జరిగిన హింసాకాండలకు బాధ్యులయినవారు కూక్లక్స్‌క్లాన్ వంటి జాతి దురహంకారపూరితములైన సంఘాలకు సంబంధించినవారే. దక్షిణాంతా తెల్లవారిదే అన్న ధోరణిలో బయలుదేరిన సంఘాలు కొన్ని జాతి సమ్మేళనానికి వ్యతిరేకంగా తీవ్ర దౌర్జన్య చర్యలతో తమ అసమ్మతి వ్యక్తీకరించాయి. జాతి దురహంకార పూరితులలో కొంతమంది వీరోచిత పూర్తిగా ఏకీభవిస్తారు. అయితే దక్షిణ రాష్ట్రాలలో వీరు చాలా స్వల్ప సంఖ్యాకులు. ఆ రాష్ట్రాలలో పై తీవ్రవాదులను వ్యతిరేకించే మితవాదు లనేకులున్నారు. వీరు క్రమికమయిన సాంఘిక రాజకీయ పురోభివృద్ధి అభిలషిస్తున్నారు. దీనికి తార్కాణంగా దక్షిణరాష్ట్రాలలో ఎంతో విచక్షణతో వ్యవహరించే మితవాద దినపత్రిక లెన్నో కనిపిస్తున్నాయి. వీటిలో జార్జియా రాష్ట్రంలో ప్రచురిస్తున్న 'అట్లాంటాకాన్‌స్టిట్యూషన్'బహుళ ప్రచారం కలిగిన దినపత్రిక.

అయితే దక్షిణ రాష్ట్రాలలో ఉన్న మితవాదు లల్పసంఖ్యాకులని అనడానికీగాని శక్తివంతమయిన ప్రజాభిప్రాయంలో ఒక భాగంగా ఉన్నారని గాని అనడానికిగాని వీలు లేదు. వీరికి తీవ్రవాదులకు మధ్య ఒక తరహా ధోరణి దక్షిణరాష్ట్రాలలో ఎక్కువగా వినవస్తున్నది. ఈ ధోరణిగలవా రల్పసంఖ్యాకులు. వీరికి ఇటీవల జరిగిన నీగ్రోల హింసాకాండ ఎంతో దిగ్భ్రాంతి కలిగించింది. అయితే వీరికి పురాతన కాలం నించి వస్తున్న సంప్రదాయాలమీద ఆచారాలమీద మక్కువ ఎక్కువ. సంస్కరణలంటే కొంచెం తటపటాయిస్తారు వీరు. జాతి వేరుపాటు విధానాలే అంటిపెట్టుకుని ఉంటారు.

దక్షిణ రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యాకులు తాత తండ్రులనాటి నుంచి నేర్చుకున్న అభిప్రాయాలు, సంప్రదాయాలు అనునరిస్తారు. వీరందరి ప్రవర్తనలు, ధోరణులు, విలువలు, బాగా పూరితే అల్ప జాతి సమ్మేళనం సంపూర్ణంగా సాధ్యపడదు. వీరందరిని పూర్తిగా జాతి ప్రజాస్వామ్యంవైపు ఆకర్షించవలసి ఉన్నది. అయితే వీరి సాంప్రదాయిక దోరణులు మార్చడ మెలగ ? అన్నదే నేటి ప్రధాన సమస్య.

ఈ సంఘ పరిణామ సమస్య ఒక్క దక్షిణాది రాష్ట్రాలకు మాత్రమే సంబంధించినది కాదు. కొద్దిగానో గొప్పగానో ఇది ప్రపంచంలో అన్ని దేశాలకు సంబంధించిన గడ్డు సమస్య. అలబామాలో నయినా, కాశ్మీర్‌లో నయినా మనిషి ఎలాగ మారుతాడు ? అన్నదే ఒక ప్రధానసమస్యగా నిలిచింది.

సాంఘిక శాస్త్రాలలో సంఘ పరిణతి ఒక గడ్డు సమస్య. ఆర్థిక పరిస్థితులలో మార్పువల్ల తప్పకుండా మిగిలిన పరిణామాలలోను, ధోరణులలోను కూడా మార్పు వచ్చి తీరుతుందని మొట్టమొదటగా మార్క్స్ ప్రతిపాదించాడు. అయితే ఆర్థిక పరిస్థితులలో మార్పు వచ్చినంతమాత్రాన జాతి సమ్మేళనం సాధ్యపడదని మన మెలుగుదుము. ఒక అర్ధశతాబ్దం నుంచి అమెరికా సాంఘిక శాస్త్రజ్ఞులు దీనికి సంబంధించిన ప్రధానసిద్ధాంతాన్నిగురించిపరిశోధిస్తూ నేడున్నారు. ఈ విషయంలో నిగియస్ గ్రూన్‌మ్ నమ్మర్ 'ఫోక్‌వేస్' అన్న ఒక చిరస్మరణీయమైన గ్రంథం రచించారు. గ్రామీణ జనపదం సంప్రదాయాచారాలు మారడం అంటూ జరిగితే చాలా నెమ్మదిగా మారతాయని ఆయన ఈ పుస్తకంలో వ్రాశారు. ఒక దేశం సంప్రదాయాలకు ఆదారాలకు కట్టుబడినప్పుడే చట్టాలతో మార్పు సాధ్యం కాగలదని ఆయన ఆ గ్రంథంలో ప్రతిపాదించారు.

ఆ గ్రంథం వెలువడిన పిమ్మట సంఘ పరిణామాన్ని గురించి మనం చాలా విషయాలు నేర్చుకున్నాము. మనిషి తనవిలువలు, సంప్రదాయాలు తొందరగా మార్చుకోక పోవచ్చును. కాని, తన ప్రవర్తన మార్చుకుంటాడు. చట్టాలు సాంఘిక పరిణతి కెంతో తోడ్పడుతున్నాయి. 1954 లో అమెరికా సుప్రీమ్ కోర్టు ఒక చరిత్రాత్మకమయిన తీర్పు ఇచ్చింది. ధానిలో జాతి వేర్పాటు విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పింది. అంతకుముందు నల్లజాతివారి కందరికీ 'సమానులే కాని విభిన్నులు' అన్న న్యాయ వ్యవస్థ వేర్పాటు విధానానికి ప్రాతిపదికగా ఉండేది. అమెరికా రాజ్యాంగంలోని ప్రధాన ప్రజాస్వామ్య సత్వాల చట్టాల కనుగుణంగానే సుప్రీమ్ కోర్టు ఈ తీర్పు యిచ్చింది. ఇది అన్నివిధాల అమెరికా ప్రజాస్వామ్యం ప్రాథమిక సూత్రాల ప్రతిపదికమీద ఇచ్చిన తీర్పు.

ప్రజాభిప్రాయాల కనుగుణంగా చేసిన చట్టాలు సాంఘిక పరిణామాని కెంతయినా ఉపకరించగలవని ఆ తీర్పు మొదటిన తరువాత, గత పది ఏళ్ల అనుభవంవల్ల బాగా స్పష్టపడింది. అమెరికా పౌరులు సామాన్యంగా చట్టాలు ప్రజల సత్ప్రవర్తనాన్నాయి వ్యక్తీకరణలని భావిస్తారు. ఎవరయినా ఒక వ్యక్తి ఏదైనా ఒక చట్టం తనకులంగీకారయోగ్యం కానప్పుడు న్యాయమార్గాల ద్వారా దాన్ని మార్చడానికి ప్రయత్నిస్తాడు. కాని ఏలలేనప్పుడు క్రమక్రమంగా చట్టాల కనుగుణమయిన ప్రవర్తన అలవరచుకుంటాడు. చట్టాలలో సహజంగా అంతర్గతమయిన ఉన్న సంఘ సంస్కారానికి తోడుపడడమే అమెరికా విద్యా విధానం ప్రధాన లక్ష్యం. అమెరికా విశ్వవిద్యాలయాలలో చాలాభాగం సంఘ సంస్కరణం కనుకూలంగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాలలో ఆయా శాఖల కధ్యక్షులు జాతి సమ్మేళనం కోసం తమ బోధనల ద్వారా తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు. రాజకీయోద్యమాలలో కూడా పాల్గొంటారు. ఈ విశ్వవిద్యాలయాలలో సుశిక్షితులయిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థుల కందరికీ జాతిసమానత్వ ధర్మాలు బోధిస్తారు.

అమెరికాలో తీవ్ర దక్షిణ పక్షాలకు చెందితే చెందిన జాతి విద్వేషవాదులతో అభ్యుదయవాదు లయిన జాతిసమ్మేళనవాదులు ఏకతెగని పోరాటం సాగిస్తున్నారు. ఈ దక్షిణ పక్షవాదుల వెనక ఉన్నవారు చాలా స్వల్ప సంఖ్యాకులు. కాన తీవ్రవాదులు చాలా తీవ్రవాదులు. రిచర్డ్ గ్రేడ్‌మాన్ అన్న గ్రంథకర్త 'తీవ్ర దక్షిణ పక్షీయులు' అన్న గ్రంథంలో ఈ తరహా వ్యక్తులను గూర్చి బాగా చర్చించారు. ఈ తీవ్రవాదులలో కూడా కొన్ని విభేదాలున్నాయని ఆయన వ్రాస్తున్నారు. కాని ఏదయినా ఒక గొప్ప దేశీయ సంక్షోభం ఏర్పడినప్పుడు ఈ విభేదాలన్నీ సమసిపోతాయనీ తీవ్ర దక్షిణ పక్షం మరింతగా చెలరేగగలదనీ భావిస్తున్నారు.

నిజంగా ఇది అమెరికా ప్రభుత్వానికొక విషమ సంధి. విప్లవాత్మకమయిన సాంఘిక పరిస్థితికి సత్వర పరిణామం చాలా అవసరం. ప్రస్తుతం జాతి సమ్మేళనోద్యమం బాగా తీవ్రంగా కొనసాగుతున్నది. సమ్మేళనవాదులు సత్వరమే తీవ్ర సంఘ సంస్కరణలు అమలులో పెట్టాలని వాదిస్తున్నారు. అయితే వీరిలో కొంతమంది వీరోచిత పూర్తిగా జాతి ఏకీభవిస్తారు. ఇందుచేత తొందరపడి విదయినా తీవ్రమయిన సంస్కరణ అమలు పెట్టి తప్పుటడుగు వేస్తే తీవ్ర దక్షిణ పక్షవాదులు బలపడవచ్చును. అంతేకాదు. కొంత తటపటాయిస్తూ వారండరు అటువైపు మొగ్గవచ్చును. సాంఘిక విప్లవానికి అమెరికా ప్రజాస్వామ్య

'మైసూరులో రాష్ట్రపతి పాలన ఏర్పాటుచేయాలి'

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రతిపక్ష నాయకుని విజ్ఞప్తి

(స్వకీయవిలేఖరి)

బెంగుళూరు, అక్టోబరు 8: మైసూరు ప్రభుత్వము, అసమర్థంగా దుష్పరిపాలనను సాగిస్తున్నదనీ, అవినీతికి పాల్పడి పెట్టుబడిదారులను శాంతింపజేస్తున్నదనీ నిన్న శాసనసభలో మంత్రివర్గముపై అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. శివప్ప ఆరోపించారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, సాధారణ పరిస్థితి ఏర్పడినప్పుడు 27 మంది పుంటున్నారని శ్రీ శివప్ప విమర్శించారు. ఆయన ఇంకా యిలా అన్నారు బిజాపూర్‌లో ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప స్వర్ణతులాభారము పట్టించుకొని, సభను పిల్మ్ తీయించుకుని దాదాపు రు 25 లేలు వ్యర్థంగా ఖర్చు చేశారు. ఒకకోటిరూపాయలకు సరైన లెక్కలు వ్రాయబడలేదని, రు 6 లక్షలు దుర్వినియోగము చేయబడినదని మైసూరు శాసనసభ్యులు అభిప్రాయపడినారు. ఈ విషయమై అవినీతి నిరోధకశాఖచే విచారణ జరిపించాలని శాసనసభ్యులు, అధ్యక్షుడు కోరి వున్నప్పటికీ ప్రభుత్వము అందుకు ఇష్టపడటము లేదు.

రాష్ట్ర ఎలెక్ట్రిసిటీబోర్డు ఆధ్వర్యంలో రు 2 కోట్ల 7 లక్షలకు లెక్కలు వ్రాయబడలేదు. శరావతి జలవిద్యుత్ ప్రాజెక్టు వ్యవహారం అవమానకరంగా వున్నది. కొన్ని ముఖ్యమైన ఫైళ్ళు కనిపించడము లేదు. ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. ఫైళ్ళనే రక్షించుకో లేకపోతే ప్రభుత్వము ప్రజాసంక్షేమాన్ని ఎలా పరిరక్షిస్తుంది? ఒప్పందం షరతులు కాదని ఒక కంట్రాక్టరుకు రు30 లక్షలు ఎక్కువ నగా ప్రభుత్వము మంజూరుచేసింది. ఈ విషయమై విచారణ జరిపించాలి.

ఇక విద్యావిషయము: సాంకేతిక విద్యాశాలల్లో సీట్లు కేటాయింపు విషయంలో మైసూరు, కర్నాటక ప్రాంతాల మధ్య వివక్షత చూపబడుతున్నది. నానాటికి ధరలు పెరిగిపోతుంటే, ధరలపెరుగుదలను అరికట్టేందుకు తమకున్న అధికారం వుపయోగించకుండా వ్యాపారస్థులను సంతృప్తిపరచేందుకు ముఖ్యమంత్రి ఇటీవల మైసూరు వాణిజ్యమండలికి పోయారు. రాష్ట్రములో మద్యనిషేధ విధానముకూడ విఫలమైంది. గత 15 ఏండ్లలో మైసూరు రాష్ట్రములో ఏ కొద్దిదూరము కూడా రైలుమార్గము వేయడము జరుగలేదు. ఇది ప్రభుత్వ ఉదాసీనతను, అసమర్థతను చాటుతున్నది."

అవిశ్వాస తీర్మానంపై చర్చకు 12 గంటల కాలాన్ని సభపతి కేటాయించారు. నేడుకూడా చర్చ జరుగుతుంది. శరావతి ఆనకట్టనుండి నీళ్లు కారిపోతున్నవని విన్నానని, డాంకుగాను తెచ్చిన సిమెంటు, ఉక్కు దుర్వినియోగము చేయబడటమే ఇందుకు కారణమని శ్రీ శివప్ప ఆరోపించారు. రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటుచేయాలని, మంత్రివర్గము రాజీనామా యివ్వాలనీ, మంత్రిప్రభుత్వాన్ని ప్రజలు ఎంచుకునేందుకు ఏలుగా ఎన్నికలు జరిపించాలని శ్రీ శివప్ప కోరారు.

రెవిన్యూమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప, ప్రతిపక్ష నాయకుని ఆరోపణలకు సమాధానమిస్తూ, వాస్తవిక విషయాలను ఆధారం చేసుకొని ఆరోపణలు చేయాలిగాని వినికిడి మాటల ఆధారంగా ఆరోపణలు చేయరాదని అన్నారు. "శరావతి ప్రాజెక్టు సమస్య విషయమై ఆందోళన జరపడంలో అర్థంలేదు. భారతప్రభుత్వము ఈ ప్రాజెక్టుకు డబ్బు పెడుతున్నది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కేంద్రం తృప్తిచెందనిదే డబ్బు యివ్వదు. నిపుణులైన ఇంజనీర్ల ఆధ్వర్యములో ప్రాజెక్టునిర్మాణ జరుగుతున్నది. ప్రణాళికా సంఘమువారు, కేంద్ర జలవిద్యుత్ సంఘమువారు ఈ ప్రాజెక్టును పరిశీలిస్తున్నారు. ప్రాజెక్టులో ఏదైనా లోపముంటే పరిదృష్టికి రాకుండాపోతుందా?" అని శ్రీ కృష్ణప్ప ప్రశ్నించారు.

నిన్న జరిగిన 5 గంటల చర్చలో 10 మంది సభ్యులు పాల్గొన్నారు.

లెబనాన్ రాయబారి శ్రీ మహమ్మద్ హఫీజ్ ఈ నెల 5 వ తేదీన తన అధికార పత్రాలను రాష్ట్రపతి డాక్టర్. రాధాకృష్ణన్‌కు అందజేశారు.

సాహసకృత్యానికి బంగారు పతకాలు

జబ్బల్‌పూర్, అక్టోబరు 8: కేంద్ర ఆర్డినెన్స్ డిపోలోచెందిన అగ్నిమాపకదళంలోని ఇద్దరు వ్యక్తులకు రక్షణమంత్రి వై. బి. చవాన్ నిన్న 'రాష్ట్రపతి బంగారు పతకాలు' బహూకరించారు.

సూపర్‌వైజర్ ఆత్మాసింగ్, ఫైర్‌మాన్ జగభాన్‌సింగ్ 1963 సెప్టెంబరు 5 న కేంద్ర ఆర్డినెన్స్ డిపోలోని ఒక మేగజీన్‌లో అగ్నిరగుల్కొనగా, తరువాత కలిగే అపాయాన్ని లెక్కచేయక సాహసంతో దానిని ఆర్పివేశారు. అందుకు ప్రశంసాపూర్వకంగా ఈ పతకాలు ఇవ్వబడినాయి. వీటికి తోడుగా వీరిరువురికీ నెలకు రూ 40 లు ప్రత్యేక పెన్షనుకూడా మంజూరు చేయబడింది.

దక్షిణ రొడీషియాకు సాయుధ బలాల బదిలీ తగదు

సమితి ధర్మకర్తృత్వ సంఘనిర్ణయం: బ్రిటన్‌కు నచ్చచెప్పమని సర్వప్రతినిధి సభకు విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 8 కేంద్ర ఆఫ్రికా సమాఖ్య ఈడిసెంబరు 31 వ తేదీన విచ్ఛిన్నమైన అనంతరం సాలిస్‌బరీకి తిరిగివచ్చే సాయుధ బలాలను దక్షిణ రొడీషియా ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని అనుమతించరాదని సూచిస్తూ సమితిధర్మకర్తృత్వ సంఘం నిన్న నొక తీర్మానాన్ని ఆమోదించింది.

గత వారంలో ఈ తీర్మానం భద్రతామండలి సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు బ్రిటన్ వీటో చేసింది.

నిన్న ధర్మకర్తృత్వ సంఘం సమావేశంలో ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో బ్రిటన్ పాల్గొనలేదు. 24 ఆఫ్రికా-ఆసియా రాజ్యాలు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 85 రాజ్యాలు, ప్రతికూలంగా రెండు రాజ్యాలు (పోర్చుగల్, దక్షిణాఫ్రికా) ఓటు చేశాయి. 11 రాజ్యాలు గైరుహాజరయ్యాయి.

ఆస్ట్రేలియా, బెల్జియం, కెనడా, సాల్వడార్, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, టర్కీ, అమెరికా గైరుహాజరయ్యాయి.

గత జులైమాసంలో విక్టోరియా ఫాల్స్ వద్ద జరిగిన మహాసభ నిర్ణయించినట్లుగా "తన వలసరాజ్యమైన దక్షిణరొడీషియాకు సాయుధబలాలను, విమానాలను బదలీచెయ్యవద్దని" సమితి సర్వప్రతినిధిసభ బ్రిటన్‌ను "కోరాలని" తీర్మానం నూచించింది.

దక్షిణరొడీషియాలో ఇప్పుడున్న ప్రభుత్వం పోయి "సంపూర్ణమైన ప్రజాప్రభుత్వం" ఏర్పడేవరకూ, అదేశానికి సర్వతంత్ర స్వతంత్రతను సూచించే అధికారాలనుగాని, చిహ్నాలనుగాని లభింపజేయరాదని బ్రిటన్‌ను కోరాలనికూడా ఈ తీర్మానం విజ్ఞప్తిచేసింది.

దక్షిణరొడీషియా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుటనే అధికారం సమితికి లేదనీ, పదేళ్ల సంవత్సరం ప్రారంభంలో సాలిస్‌బరీ ప్రభుత్వానికి బదిలీయ్యే పద్ధతి, వైమానికబలాలు, 10 ఏళ్ళక్రితం సమాఖ్య ఏర్పడినప్పుడు అదేశం లభింపజేసినదేనని బ్రిటన్ వాదిస్తోంది.

సుడాన్‌కు ఖిలాయ్ ఉక్కు

విశాఖపట్నం, అక్టోబర్ 8: భిలై ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి చేయబడిన 1200 టన్నుల ఉక్కు పట్టాలు ఇక్కడికి చేరవేయబడినవి. సూడాన్ రేవుకు తీసుకపోయే నిమిత్తము ఈ పట్టాలను "ఎస్. ఎస్. అర్జెన్ ఫెల్స్" నౌకకు నేటిఉదయం ఎత్తారు.

తమరైవ్వేశాఖ నిమిత్తము సూడాన్ ప్రభుత్వము 12,500 టన్నుల ఉక్కు పట్టాలకు 'హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్'కు ఆర్డరిచ్చివున్నది.

ఆ ఆర్డరు మేరకు ఈ పట్టాలు పంపడము జరుగుతున్నది. ఈ నౌక తరువాత "ఎస్. ఎస్. జెజెన్‌ఫెల్స్" "ఎస్. ఎస్. ఫాకెన్‌ఫెల్స్" నౌకలలో ఉక్కుపట్టాలు పంపడము జరుగుతుంది. రెండు నౌకలలో మొదటిది ఈనెల 28 న, రెండవది నవంబర్ 12 న బక్కొక్కటి 3500 టన్నుల చొప్పున రైలుపట్టాలు తీసుకపోతవి.

మద్రాస్‌లో వర్షం

మద్రాస్, అక్టోబర్ 9: నిన్న రాత్రి ఇక్కడ ఉరుములు, మెరుపులతో పెద్దవర్షం పడింది. రెండు గంటలసేపు కురిసిన ఈవర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయ్యాయి. మీనంబాకం పరిశీలనా కేంద్రము ద్వారా నిన్న సాయంత్రం 5-30 ల నుంచి 2 గంటల వరకు 95 మిల్లిమీటర్ల వాన కురిసినట్లు తెలిసింది.

బెంగుళూరు అర్చిబిషప్పు

వాటికన్‌సిటీ, అక్టోబర్ 7: రోమ్‌లో ఒక అస్వస్థతలో వైద్యం చేయుంచుకుంటున్న బెంగుళూరు ఆర్చిబిషప్పు థామస్ పైతల్ మూరిని పోప్‌పాల్ చూచి పరామర్శించారు.

భారతదేశం దాడి పట్ల పాక్ భయం

నిజమైనదనే భావం అమెరికాలో కలిగించగలిగినట్లు భుట్టో ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 8:

నిర్మాణాత్మకమైన వైఖరితోనే తాము వాషింగ్టన్లో సంప్రతింపులకోసం వచ్చారనీ, భారతదేశంనుంచి దురాక్రమణ విషయమై పాకిస్తాన్ వెలిపుచ్చే భయం నిజమైనదేనన్న భావం అమెరికాలో ఏర్పడినంతమేరకు తాము కృతకృత్యులైనట్లేననీ పాకిస్తాన్ విదేశాంగమంత్రి జుల్‌ఫికర్ అల్లీ భుట్టో అన్నారు.

ఈ సంప్రతింపులు పాకిస్తాన్‌లో మళ్ళీ కొనసాగుతాయనీ, అమెరికా ఉద్యోగుల బృందం ఒకటి తమదేశం రానున్నదనీ, అందులో బహుశా విదేశాంగశాఖ సహాయకార్యదర్శి జార్జి బాల్ కూడా వుండవచ్చుననీ భుట్టో రాత్రి పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ అన్నారు.

'భారతదేశం పాకిస్తాన్‌పై దాడి చేస్తే చైనా, మీకు వత్తాసుచేస్తే సూచన మీకు ఎన్నడైనా లభించిందా' అని మరీమరీ అడగగా శ్రీ భుట్టో ఇట్లా అన్నారు: చైనాలో మాకు స్నేహిత బృందం ఏమీలేదు. ఈ విషయమై పెకింగ్ ప్రకటనేమీ చేయలేదు. కాని భారత్ పాకిస్తాన్‌పై దెబ్బతీస్తే పొరుగు రాజ్యం ఏదిగానీ ఉదాసీనత వహిస్తుందా అని నా అనుమానం. అందుచేత అది (చైనానుంచి సహాయం వస్తుందనుకోవడం) బేసబబైనదూహ అనుకోను.

కాశ్మీర్‌పై భారతదేశంతో మళ్ళీ సంప్రతింపులు ప్రారంభమయే అవకాశం ఆట్టేలేదని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై సంప్రతింపులకు సమ్మతిస్తేనే ఇకపై సైనికసహాయం చేస్తానని అమెరికా భారతదేశానికి చెప్పుందని ఏమైనా అనుకొంటున్నారా అని అడుగగా, ప్రస్తుత పరిస్థితులలో ఆవిధంగా అనుకోవటం 'కొంచెం అవాస్తవికం'రా వుంటుందనీ, నిరుడు చైనాతో సంఘర్షణ, అమెరికా ఆయుధసహాయం విషయంలో అనిశ్చితస్థితి వున్నప్పుడే భారతదేశం కాశ్మీర్‌పై పరిష్కారానికి సుముఖత చూపలేదనీ శ్రీ భుట్టో జవాబు చెప్పారు.

భారత్‌కు సహాయం తనను బలహీనపరిచింది

పాశ్చాత్య దేశాలతో సైనిక మైత్రి బంధాలద్వారా పాకిస్తాన్‌పైన గల బాధ్యత లేమిటని అడుగగా శ్రీ భుట్టో ఇట్లా అన్నారు: భారతదేశానికి ఆయుధ సహాయం చేయటంవల్ల పాశ్చాత్యదేశాలు సెంటోలోనూ, సీటోలోనూ కూడా పటిష్ఠంగా పాల్గొనే తాహతుమాకు లేకుండా చేశాయి. తనకు వున్న సాధన సంపద సమస్తం తనరక్షణకే అవసరమని పాకిస్తాన్ అభిప్రాయం. అయితే పాకిస్తాన్ సీటోలో సభ్యత్వం వొదులుకోలేదు. ప్రస్తుత పరిస్థితులలో అటువంటి తలంపుకూడా లేదు.

మామీద దాడిజరిగితే సహాయం చేస్తామన్న అమెరికా హామీని మేము గుర్తించకపోలేదు. కాని తీరా దురాక్రమణ జరిగిన తర్వాత ఆ హామీని నిలబెట్టుకోవటం ఎంతవరకూ సాధ్యం అన్నది ప్రశ్న.

దీనికి నిజమైన జవాబు భారత్ పాకిస్తాన్ మధ్య సైనికులు ఎదురు బొదురుగా నిలబడవలసిన పరిస్థితిని తొలగించటం, అంటే కాశ్మీర్ పరిష్కారం.

ఇప్పుడు ఈ రెండుదేశాల మధ్యా పరిస్థితి ఏమీ మెరుగు కావటంలేదు. పైగా దురదృష్టవశాత్తూ విషమిస్తోంది.

పాశ్చాత్యదేశాలు భారత్‌కు సహాయం చేస్తూనే వుండేటట్లయితే, పాకిస్తాన్‌తో పరిష్కారానికి రావలసిందని ఆదేశానికి నిష్కర్షగా చెప్పాలని పాకిస్తాన్ వాటిని కోరుతున్నది. ప్రపంచం భారత్‌పట్ల అనవసరంగా చాలా దయగా వుంటోంది. ఆదేశానికి అమెరికా నుంచేకాక సోవియట్ యూనియన్‌నుంచికూడా ఆయుధాలు లభిస్తున్నాయి. కీటన్నిటికీ తోడు స్వంతసాధన సంపదకూడా వుంది. అది పాకిస్తాన్‌కు ఉన్నదానికంటె చాలా అధికం.

చైనా అమెరికాలమధ్య సహయోధ్యకు సావకాశం

మరికొన్ని, ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా శ్రీ భుట్టో ఇట్లా అన్నారు: అమెరికా కమ్యూనిస్టు చైనాలమధ్య సంభాషణకు చాలా అవకాశం వున్నదని నా అభిప్రాయం. ప్రధానమైన ఫార్మోజాపై సమాధానం కుదరటం అసాధ్యమైన మిగతా అనేక ముఖ్యవిషయాలపై సమాధానం కుదరవచ్చు.

శ్రీ భుట్టో కొద్ది రోజులుగా ఇక్కడ వుండి, శ్రీ జార్జిబాల్ గత మాసం పాకిస్తాన్‌లో ప్రారంభించిన సంప్రతింపులను కొనసాగించారు. గత శుక్రవారం అధ్యక్షుడు కెనడీని కూడా కలుసుకొన్నారు.

శ్రీ బాల్ మళ్ళీ పాకిస్తాన్ వెళ్ళవచ్చునని శ్రీ భుట్టో అన్నదానిపై, అమెరికన్ అధికారులు పాకిస్తాన్ వెళ్లే బృందాలు రాజకీయ విషయాలు చూసేవారెవరు వుండేదీ ఇంకా నిర్ణయం కాలేదన్నారు.

సేనాధిపవర్గం అధ్యక్షుడు జనరల్ మాక్సెల్ టేలర్, నవంబరు 5, 6 తేదీలలో అంకారాలో జరిగే సీటో సైనిక సంఘం సమావేశానంతరం పాకిస్తాన్ వెడతారని అధికారులు గత శనివారం ప్రకటించి వున్నారు.

డొమినికన్ రిపబ్లిక్‌లో ముట్టడి పరిస్థితి

శాంటోడొమినిక్, అక్టోబర్ 8: డొమినికన్‌రిపబ్లిక్ అంతటా ముట్టడివిరిస్థితి ఏర్పడినట్లు గతరాత్రి ప్రకటించారు, ప్రవాసంలో వున్న మాజీఅధ్యక్షుని నమర్థించే విద్యార్థి దళాలు పోలీసులకు పెద్దగా సంఘర్షణలు జరుగడంవల్ల ఈ ప్రకటన జరిగింది.

నరానరి రాకపోకల పునరుద్ధరణ

హైదరాబాద్, అక్టోబర్ 8: కేంద్ర రైల్వే సికింద్రాబాద్—ద్రోణాచలం మీటర్ గేజి సూర్యాపేటలో కురుమూర్తి, వనపర్తి మధ్య నరానరి రాకపోకలు పునరుద్ధరింపబడినవి. గుడ్డువాగనులు పట్టాలు తప్పినందున రాకపోకలకు అవరోధము ఏర్పడింది.

హైద్రాబాదువార్తలు

పరిషత్తులకు ఎన్నిక

తేదీలు నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, అక్టోబరు 8: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మృతి వల్ల శాసన పరిషత్తులో ఏర్పడిన ఖాళీకి జరగవలసి వున్న ఎన్నిక వివరాలను ఎన్నికల సంఘంవారు ప్రకటించారు,

అక్టోబరు 16 లోపల దరఖాస్తులు చేరుకోవాలి. అందుకు అదే చివరిరోజు. దరఖాస్తుల పరిశీలన 18 న జరుగుతుంది. 21 న తేదీలోగా ఉపసంహారాలు జరగవచ్చు. నవంబరు 11 న పోలింగు జరుగుతుంది. నవంబరు 14 లోపల ఎన్నిక పూర్తిఅవుతుంది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శి ఈ ఉపఎన్నికకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తారు.

ప్రభుత్వోద్యోగులకు హిందీ తరగతులు

హిందీ ప్రచారసభచే ఏర్పాటు

హైద్రాబాదు, అక్టోబరు 8: రాష్ట్ర సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు హిందీని నేర్పేందుకుగాను హిందీ ప్రచారసభ (హైద్రాబాదు) వారు తరగతులు ఏర్పాటు చేశారు. దీనికి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ మొన్న శనివారంనాడు ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ పాయ్ హిందీయొక్క ప్రాముఖ్యాన్నిగూర్చి మాట్లాడారు. హిందీమూలంగా దేశంలో ఐకమత్యం పెంపొందుతుందని ఆయన అన్నారు.

ప్రాంతీయభాషల ప్రాముఖ్యాన్ని గూర్చి గూడా ఆయన ఈ సందర్భంలో వివరించారు.

ఆంతకుముందు సభ కార్యదర్శి డా॥ రాజ్‌కిశోర్ మాట్లాడుతూ, హిందీ ప్రచార సభ కార్యకలాపాలను గురించి ప్రస్తావించారు.

పరిశ్రమశాఖ మూసారంబెండెడు డా॥ వీర్‌నాథ్ ప్రసాద్ వందనసమర్పణం చేశారు.

23 న రాజధానికి లాల్‌బహదూర్ రాక

హైద్రాబాదు, అక్టోబరు 9: మాజీ దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అక్టోబరు 23 నాటికి హైద్రాబాదుకు వస్తున్నారు. ఆ రోజున ఆయన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి పౌరసన్మానం

పాలకొల్లు, అక్టోబర్ 8: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి మొన్న ఇక్కడ పురపాలకసంఘంవారు పౌరసన్మానం జరిపారు.

తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ, కాంగ్రెసువాదులు తమలోని భేదాభిప్రాయాలను మరచిపోయి కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయాలని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో రైతులు అనుభవిస్తున్న ఇబ్బందులను శ్రీయుతులు పరకాల శేషావతారం: అద్దేపల్లి సత్యనారాయణమూర్తి పన్నించారు. శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి మంత్రి గౌరవార్థం విందునిచ్చారు.

నాటక పోటీలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టడానికి వచ్చిన సినీనటుడు శ్రీ ఎస్, వి. రంగారావుకు, రెవిన్యూమంత్రికి గొప్ప సన్మానము చేశారు. (స్వ. వి.)

పి. సి. సి. ని రద్దు చేసి ఆడ్‌హాక్ సంఘం వేయాలి

కాంగ్రెస్ అధ్యక్షునికి ప్రత్యర్థివర్గం నాయకుల అత్యవసర వర్తమానం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 8:

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని రద్దుచేసి సంస్థ ఎన్నికలను నిర్వహించడానికి ఆడ్‌హాక్ సంఘాన్ని నియమించగోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ప్రత్యర్థివర్గ నాయకులు నేడు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షునికి అత్యవసర లేఖ ఒకటి వ్రాశారు.

అఖిలభారత కాంగ్రెసుకు ప్రత్యర్థులు వ్రాసిన లేఖలో ఇంకా ఇలావుంది: "ఈక్కడి కాంగ్రెసు సంస్థలో భిన్నాభిప్రాయాసమధ్య సమాధానము సాధించాలనేదిద్దేశ్యంతో 1963 లగన్టు 12 న ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలను వాయిదాచేసిన విషయం మీకు తెలిసిన సంగతే. సమాధానకృషికి లోడ్యదేనిమిత్తము అఖిలభారత కాంగ్రెసుసంఘం పంపిన శ్రీ వై. బి. చవాన్ సెప్టెంబర్ 26, 27 తేదీలలో ఇక్కడికి వచ్చివున్నారు. అభిప్రాయాలన్నింటినీ వారు సావధానముగా విన్నారు. తమ ఉద్దేశాలను ఢిల్లీలోని నాయకులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు.

శ్రీ చవాన్‌కు మేము విన్నవించుకున్న విషయాలను ఈ విజ్ఞప్తిద్వారా మీముందు పుంచదలచాం. అవి:

(1) ముఖ్యమంత్రిపదవిని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవిని ప్రదేశ్ కాంగ్రెసులోని ఇరువర్గాలవారు పంచుకొని కలసికట్టుగా వ్యవహరించాలని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సూచించిన ఏర్పాటును తక్షణం అమలు జరపాలి.

(2) ఇది సాధ్యంగాకపోతే వాయిదాపడిన సంస్థ ఎన్నికలను ఆలస్యము లేకుండా అమలు జరపాలి.

(3) ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయించే ఉద్దేశ్యంతో మంత్రివర్గ పక్షమువారు సాచివేతగా వ్యవహరిస్తున్నందున పి. సి. సి. కార్యవర్గమును రద్దుచేసి దానిస్థానే వెంటనే ఎన్నికలు నిర్వహించడానికిగాను "ఆడ్‌హాక్ సంఘాన్ని నియమించాలి."

శ్రీ సుధీంద్రనాథ్ ముఖర్జీ మృతి

రాజ్యసభ కార్యదర్శి

న్యూఢిల్లీ, అక్టోబరు 3: 1952 లో రాజ్యసభ ఏర్పడినప్పటినుంచి దానికార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ సుధీంద్రనాథ్ ముఖర్జీ నేడు మరణించారు. వారి వయస్సు 65 సంవత్సరాలు.

శ్రీ ముఖర్జీ కొన్నివారాలుగా అస్వస్థులుగా వున్నారు. ఆకస్మికంగా నిన్న హృద్రోగం వచ్చింది. అప్పటికప్పుడే స్పృహకోల్పోయి నేటి తెల్లవారుజామున 4 గంటలకు చనిపోయారు.

రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్, రాజ్యసభ అధ్యక్షుడు డా. జాకిర్ హుసేన్ అందరికంటే ముందుగా శ్రీ ముఖర్జీ గృహానికివెళ్లి ఆయనియందు తమకుగల గౌరవభావాన్ని వ్యక్తపరచేశారు.

స్కోర్జీలో స్వల్ప భూకంపం

కాంగ్రెసు, అక్టోబరు 8: [illegible] ఘాల [illegible] భూకంపం సంభవించిన స్కోర్జీలో [illegible] తిరిగి భూమి కంపించింది. ప్రమాదాలు జరిగినట్లు ఇప్పటికరకు వార్తలేవీ కలేదు.

గుంటూరు పురపాలక సంఘం ఎన్నికలు

పార్టీ తరఫున పోటీ చేయకూడదని ప్రదేశ్ కాంగ్రెస్ సివిక్‌బోర్డు నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8: గుంటూరు మునిసిపాలిటీకి జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెసు తరఫున అభ్యర్థులను నిలబెట్టకూడదని నిన్న సాయంత్రం ఇక్కడి ఉపాధ్యక్షుడు శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అధ్యక్షతను జరిగిన సమావేశములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సివిల్ బోర్డు నిశ్చయించింది.

అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు ప్రస్తుతము గాంధీ ఆస్పత్రిలో వున్నందున సమావేశానికి మీర్ అధ్యక్షత వహించవలసి వచ్చింది.

గత మూడు సంవత్సరాలనుండి గుంటూరులో ఎన్నికద్వారా ఏర్పడిన సంఘంలేదు.

కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నిక సందర్భమున ప్రదేశ్ కాంగ్రెసుసంఘం గతవారం పి. సి. సి. కార్యదర్శి శ్రీ చొక్కారావును, ఆర్గనైజరు శ్రీ కిలం పిద్దారెడ్డిని పట్టణకాంగ్రెసు, జిల్లాకాంగ్రెసు సంఘాలలో సంప్రదించే నిమిత్తము గుంటూరు పంపించింది.

చాలా వార్డులకు పట్టణ కాంగ్రెసుసంఘ్య జిల్లా కాంగ్రెసుసంఘం ఏకగ్రీవముగా అభ్యర్థులను సిఫార్సుచేసి పుచ్చుదుగ మునిసిపలు ఎన్నికల్లో కాంగ్రెసు గెలుస్తుందని శ్రీ చొక్కారావు లభిప్రాయ మిచ్చినట్లు తెలుస్తున్నది. ప్రదేశ్ సివిల్‌బోర్డు ఆమోదించిన అభ్యర్థులను బలపరుస్తామని దరఖాస్తులు పంపిన 70 మంది శ్రీ చొక్కారావుకు మాట ఇచ్చినట్లుగూడా తెలుస్తున్నది.

అయినా, జిల్లాకాంగ్రెసు కార్యవర్గ సమావేశానంతరము తలవని తలంపుగా విభేదాలు పైకిపొచ్చి 'కరపత్రాల ప్రచురణ' ప్రారంభమైనందున కాంగ్రెసు తరఫున అభ్యర్థులను నిలబెట్టకూడదని సివిల్‌బోర్డు విధిరేక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

వ్యక్తిగతముగా ఎన్నికల్లో పాల్గొనుటకు కాంగ్రెసువారికి అనుమతిస్తారని తెలుస్తోంది.

నేడే

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గారిచే

కాఫీ బోర్డ్ భవనము

ప్రారంభోత్సవము

నెం. 1 విధాన వీధి, బెంగుళూరు

రెండు దశాబ్దాలుగా భారతదేశపు కాఫీ పరిశ్రమలో ఉత్సాహోత్మకము, బహు ప్రయోజకత్వము అగు వివిధ సంబంధాల ఫలితంగా ఏర్పడిన చిహ్నము.



17 వ సవరణ ప్రజా స్వామ్యానికే దెబ్బ

శ్రీ మున్షీ హెచ్చరిక: 'చిన్న రైతులు శిస్తు వసూలు చేసే దళారులుకారు'

బొంబాయి, అక్టోబర్ 8 : అన్ని వర్గాల ఆస్తిపరులకు రాజ్యాంగంలో హామీ యివ్వబడిన హక్కుల రక్షణ లేకుండాచేయటమే 17 వ సవరణ లక్ష్యమని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ కె. ఎం. మున్షీ పేర్కొన్నారు. వ్యవసాయ ఆస్తులు ఉన్నవారేకాకుండా వ్యవసాయంతో సంబంధం ఉన్నవారుగూడా యీ రక్షణను కోల్పోవలసి ఉంటుందనిఆయన హెచ్చరించారు. ముఖ్యంగానష్టపరిహారానికి సంబంధించినన్యాయమైన హక్కులను యీ సవరణ లాగివేస్తుందన్నారు.

'రాజ్యాంగానికి తీసుకురాదలచిన 17 వ సవరణ పరిణామాలు' అనేఅంశంపై స్వతంత్ర పార్టీ అధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ మున్షీ పై విధంగా తెలిపారు. రాజ్యాంగ సూత్రకర్తలలో శ్రీ మున్షీ ఒకరు.

"రైత్వారీ భూభాగముందుల అన్యాయమైన హక్కులనుంచి కవులుదారులకు సహాయకరంగా లేబడిన భూముల రక్షణ చట్టాల చెల్లుబడిని సుప్రీంకోర్టుగాని, దేశంలో ఏ పార్టీగాని కాదని ఉండలేదు. అలాంటప్పుడు ఈ సవరణను తీసుకొనిరావలసిన అవసరం ఏమిటి?"అని శ్రీ మున్షీ ప్రశ్నించారు.

బిల్లులోని రెండవక్లాజు మరింత ప్రమాదకరమని చెబుతూ, 'ఏ స్టేటు' పద నిర్వచనాన్ని రైత్వారీ భూములున్నవారికి యింకా యితరరకాల భూములున్నవారికి వర్తింపచేయజూస్తున్నారని ఆయన అన్నారు. చిన్నభూస్వాములు శిస్తు వసూలుచేసే దళారులవంటివారు కారన్నారు.

ఈ సవరణగనుక ఆమోదింపబడితే ప్రజాస్వామ్యానికి వెన్నెముకలయిన గ్రామీణ భారతదేశం యావత్తు కాంగ్రెసుపార్టీ దయా ధర్మభిక్షాలమీద ఆధారపడవలసి వస్తుందని శ్రీ మున్షీ తెలిపారు.

అమెరికాలో 175 సంవత్సరాల్లోను 22 సవరణలనుమాత్రం చేయగా భారతదేశంలో 13 సంవత్సరాలకే 17 వ సవరణ రానున్నదన్నారు.

ఢిల్లీలో కొత్తరకం జాడ్యం

డాక్టర్లచే పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 7 :—ఢిల్లీలో వ్యాపిస్తూన్న కొత్తరకం జాడ్యాన్ని గూర్చి డాక్టర్లు, కాంపౌండర్లు, నర్సులు పరిశీలన చేస్తున్నారు.

ఈ జబ్బు "ఫ్లూ జ్వరం" మాదిరిగా వస్తుంది. పెద్ద జ్వరం, కంఠంనొప్పి, తల పోటు, వడుపునొప్పి—దీని లక్షణాలు.

ఢిల్లీలో ఈ వ్యాధి ఎంతగా వున్నదీ తేల్చడానికి కార్పొరేషన్ వారు ఇంటింటికి మనుష్యులను పంపి ఆరా తీయిస్తున్నారు. ఈ జబ్బుకు తగిన చికిత్స ఏమిటో తేల్చడానికి గట్టి పరిశోధనం ప్రారంభమైంది. అఖిల భారత వైద్యశాస్త్ర పరిషత్తు వారు ఈ పని చేస్తున్నారు.

రష్యాబంగారం విక్రయం

10 కోట్ల పౌనుల నిలువగలది

మాస్కో, అక్టోబరు 8 : రష్యాభారీఎత్తున 4 వ తేదీరాత్రి బంగారం అమ్మకంచేయడంతో ఇక్కడి మార్కెట్‌లో నేడు బంగారంధర కొద్దిగా పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియాల నుంచి పెద్దఎత్తున గోధుమ కొనుగోలుకు వెళ్లించవలసి వచ్చినందున గత కొద్దివారాలలో సుమారు 7 కోట్లనుంచి 10 కోట్ల స్టెర్లింగు వరకు నిలువను ఈ బంగారం అమ్మకం జరిగినట్లు తెలిసింది.

లండన్‌లో భారత శాంతి యాత్రికులు

అమెరికాలో నిరాయుధీకరణ ప్రచారానికి సంకల్పం

లండన్, అక్టోబర్ 8: 'ఎరిస్' అధ్యక్షభవనం ముందు స్వతిలేక ప్రదర్శనలు ఒరిపేసందుకుగాను ఫ్రాన్స్‌నుంచి రెండువారాల క్రింట వచ్చినేయబడిన యిద్దరు భారతీయు 'శాంతి యాత్రికులు,' శాంతి సంస్థల సంప్రదింపుల సంఘం అధ్వర్యంలోజరిగిన ఒక సమావేశానికి హాజరైనారు. అణ్వస్త్ర నిరాయుధీకరణ ప్రపంచశాంతిని గురించి కృషిచేస్తున్న వివిధ శాంతిసంస్థల కార్యకలాపాలను సమన్వయించటంలో ఉన్న మార్గాలను కనిపెట్టేనిమిత్తం గత వారాంతంలోజరిగిన సమావేశం యిక్కడ ఏర్పాటైంది.

ఈ యిద్దరు శాంతివాదులు—ప్రకాశ్ కీర్తిన్, నరేశ్‌కుమార్—అమెరికా పర్యటనకు ప్రయాణ పత్రాలకోసం నిరీక్షిస్తున్నారు. వీళ్లకే అధ్యక్షులు కెనెడీ కలుసుకోవాలని ఏరి ఆశయం. తమ ధ్యేయమైన శాంతి, నిరాయుధీకరణలను అమెరికాలో ప్రచారం చేయాలని గూడా వీరు సంకల్పించారు.

కాపగున్నేరి పంచాయతీ

కాళహస్తి, అక్టోబరు 7 : కాళహస్తి పంచాయతీ సమీపంలో చేసిన కాపగున్నేరి పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ సంగటి ఎల్లప్పరెడ్డి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికలు వారు. పంచాయతీ విస్తరణాధికారి శ్రీ నారాయణరెడ్డి ఎన్నికను నిర్వహించారు.(స్వ. వి)

ప్రాగ్‌తో విమాన యాన ఒప్పందం

పాకిస్తాన్ సంకల్పం

కరాచీ, అక్టోబర్ 8: పాకిస్తాన్ చెకోస్లొవాకియాతో విమానయాన ఒప్పందం ఒకటి చేసుకోవాలని సంకల్పించింది.

రష్యాతో గతవారం కుదుర్చుకొన్న ఇటువంటి ఒప్పందంపై నిన్న సంతకాలుజరిగాయి. దానిప్రకారం ఉభయదేశాల విమానాలకు ఒండొంటి ప్రాంతం మీదుగా ఎగిరివెళ్ళే హక్కులు లభిస్తాయి. అడేకాక, ఆయాదేశాలనుంచి అన్యదేశాలకు ప్రయాణించే హక్కులు కూడా లభిస్తాయి.

ఈ ఏర్పాటు ఉభయదేశాల మధ్య స్నేహబంధాలను దృఢం చేయగలవని నిన్నచేసిన సమష్టి ప్రకటనలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ ఇటీవలే చైనాతో కూడా ఒక విమానయాన ఒప్పందం చేసుకొనివున్న సంగతి తెలిసిందే.

అస్సాంలో విస్తారమైన ఖనిజ సంపద

ఇటీవలి పరిశోధనలు సూచిస్తున్న వైనం

షిల్లాంగ్, అక్టోబరు 7 : ఇటీవల జరుపబడిన పరిశోధనవల్ల అస్సాంలో ఖనిజసంపద విస్తారంగా ఉండవచ్చునని తెలుస్తున్నది.

గారో కొండప్రాంతాల జిల్లాలోని పశ్చిమ దలాంగిరి బొగ్గుప్రాంతంలో యిటీవలత్రవ్వకం పనులు సాగించారు. అచట 12½ కోట్ల టన్నుల బొగ్గుఉన్నట్టు తెలిసింది. ట్యూరా శ్రేణికి దక్షిణంగాఉన్న ప్రాంతంలో సుమారు 10 కోట్లటన్నుల బొగ్గు సంపద కనబడింది.

అస్సాంలో దొరికే సిలిమనైట్ ప్రపంచంలో కల్లా అత్యుత్తమంగా ఉన్నట్టు తెలుస్తున్నది, రష్ట్రప్రభుత్వం త్వరలో గనుల త్రవ్వకానికి పూనుకుంటుంది.

సంయుక్త మికీర్, ఉత్తరకచార్ కొండల్లో సిమెంటు ఉత్పత్తికి పనికొచ్చే సున్నపురాయి 3 కోట్ల టన్నులవరకు ఉన్నట్టు యిటీవలి పరిశోధనలు తెల్పాయి.

షిల్లాంగ్‌కు 16 మైళ్ళ దూరంలోఉన్న మాఫ్లాంగ్ సమీపంలోదొరికే బోరిన్ శిలను గురించి భారత భూగర్భ పరిశోధనా శాఖవారు కేంద్రగాజు, సిరమిక్‌సంస్థలో ప్రయోగాలు జరిపారు. ఇది ఎలక్ట్రో-వింగణీ సామాన్లను తయారుచేయటానికి తగినదిగా ఉన్నదని తెలిసింది. బెంగుళూరు పింగాణీ ఫ్యాక్టరీ ఈ శిలపై, ఫెల్‌స్పార్, క్వార్ట్జ్ వంటి సరేశీ ముడిపదార్థాలపై ప్రయోగాలు జరపటానికి సమ్మతించింది. ఖాసీ జైన్‌తియా కొండల్లోని రైట్ యింగ్ బొగ్గుప్రాంతంలో దొరికే గాజయిసుక మామూలుగాజు, గాజుసీసాలను తయారుచేయటానికి పనికొచ్చేదిగా ఉన్నది.

రష్ట్రంలోని వివిధప్రాంతాలలో ఖనిజ సంపదలు విస్తారంగా ఉన్నట్టు మరికొన్ని పరిశోధనలవల్ల బైటపడవచ్చునని ఆశిస్తున్నారు. (ద. పి. ఏ.)

15 మంది సభ్యులతోకూడిన డ్యూక్ ఎల్లింగ్‌టన్ వాయిద్య బృందంవారు అక్టోబరు 5 న మద్రాసు వచ్చారు. వారు నాలుగురోజులు మద్రాసులోవుండి, రెండు వాయిద్య ప్రదర్శనాలు ఇస్తారు. ఈ బృందం తాత్కాలిక నాయకుడుగావున్న బిల్లీ స్ట్రేహోర్న్‌కు విమానాశ్రయంలో స్వాగతమిచ్చినప్పుడు తీసిన ఫోటో.

తెక్కలి తాలూకాలో క్షామ పరిస్థితి

కలెక్టరుకు స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

శ్రీకాకుళం, అక్టోబరు 8: తెక్కలి తాలూకాలో క్షామానికిగురైన ప్రాంతంలో బిల్లా కలెక్టరు, పీ. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఈనెల 5 వ తేదీన పర్యటించారు. వారివెంట తహసిల్దారు, తెక్కలి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు వున్నారు.

తాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ శ్రీ డి.ఎస్. రెడ్డి యిలా వ్రాస్తున్నారు:కోట బొమ్మలలో తాలూకా స్వతంత్రపార్టీ ప్రతినిధివర్గము కలెక్టరును కలుసుకొని, వర్షాలు కురవనందున ప్రజలు ప్రతికూల పరిస్థితులు వెదుర్కొవలసి వచ్చిందని తెలియజేస్తూ, ఈ తాలూకాను క్షామ ప్రాంతంగా ప్రకటించవలసిందిగా కోరారు. భూమిశిస్తు, బుణాలు బకాయిల వసూళ్లు ఆపివేయించాలని, అన్నిరకాల భూములకు శిస్తు రెమిషన్ యిప్పించాలనీ, ఇరిగేషన్ పనులు ప్రారంభించాలనీ, రోడ్లను వేయించాలనీ, బావులను త్రవ్వించాలనీ బావుల సబ్సిడీ పథకాన్ని మాగాణీ భూములకు కూడా విస్తరించాలనీ, పశువులకు మేత, రైతులకు విత్తనాల వల్లు ఉచితంగా నవ్లయ్ చేయాలనీ, రైతులకు బుణాలు మంజూరు చేయాలనీ కలెక్టరుకు సూచించారు.

తాలూకాలో తక్కిన ప్రాంతములో ఈ నెల 16 న వర్షంపించి, తగిన చర్య తీసుకొనే నిమిత్తము ప్రభుత్వానికి సమగ్ర నివేదికను పంపుతానని కలెక్టరు చెప్పారు.

గోవాలో ఎన్నికలు : డిసెంబరు 9 న పోలింగు

పాన్‌జిమ్, అక్టోబరు 8: గోవాశాసనసభా స్థానాలు 30 కీ లోక్‌సభా స్థానాలు రెండింటికీ ఎన్నికలు డిశంబరు 9 న జరుగనున్నాయి. 12 వ తేదీగా ఫలితాలు తెలుస్తాయి.

భద్రాద్రి రామాలయ ఉద్ధరణ కృషి

ధ్యానమందిరం, కల్యాణ మంటపం ఏడాదిలో సిద్ధం

భద్రాచలం, అక్టోబరు 8: భద్రాద్రి శ్రీ రామాలయ ఉద్ధరణసంఘం కార్యవర్గము వారు గత శుక్రవారం శ్రీ బల్లూరి చంద్రబాళి అధ్యక్షతన సమావేశమై, ఆలయ ఉద్ధరణ విషయంలో ఇంతవరకు జరిగిన అభివృద్ధినిగూర్చి చర్చించారు. ఇప్పుడు జరుగుతున్న పనులను శీఘ్రంగా పూర్తి చేయించవలసిందిగా ఇంజనీరును, గణపతి స్థపతిని కోరారు.

కార్యవర్గము ఆలయ ఉద్ధరణకు సంబంధించిన ఆర్థికపరిస్థితిని కూడా సమీక్షించింది. మొత్తము రు 19,13,429.02 లలో రు 14,84,251.10 లు ఆగస్టు అఖరుకు ఖర్చు చేయడమైనది. ఇకరు 4,29,177.92 లు మాత్రమే మిగిలివున్నది. కల్యాణమంటపము, గర్భాలయము చిత్రకూట మంటపములతోసహా చాలా పనులను పూర్తి చేయవలసివున్నది.

ఈ సమావేశానికి శ్రీయుతులు ఎస్. టి. జి: వరదాచార్యులు. పీ. హనుమంతరావు. పైడి లక్ష్మయ్య. సుబ్బారెడ్డి, సీలంరాజు వెంకటశేషయ్య, ఎం. మాధవరావు గార్లు హాజరయ్యారు.

రు 2 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న శ్రీ రామదాసు ధ్యానమందిరానికి శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య, ప్రధాన సింహద్వార సంస్థాపన మహోత్సవంచేశారు, ఒక సంవత్సరంలోగా ధ్యానమందిర నిర్మాణం పూర్తవుతుందని వచ్చే ముక్కోటి ఏకాదశినాటికి సిద్ధం చేయబడుతుందని తెలుస్తోంది.

నూతన కల్యాణమంటపము తాలూకు స్తుతి నిజయానికి శ్రీ సీతారామాలయ ఉద్ధరణ సంఘాధ్యక్షుడు శ్రీ బల్లూరి చంద్రబాళి శంకుస్థాపన చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరుకు కళ్యాణమండపము సిద్ధమవుతుందని, ఈ ఏడాది కల్యాణమహోత్సవము నూతన కళ్యాణమంటపములోనే జరుగుతుందని తెలుస్తోంది. (స్వ. వి.)

శ్రీశైల జీర్ణోద్ధరణకు పంచవర్ష ప్రణాళిక

శ్రీ పి. రంగారెడ్డి సూచన

మార్కాపురం, అక్టోబరు 7 : శ్రీ శైల జీర్ణోద్ధరణ విషయంలో ఇంకనూ జరుగవలసిన పనుల దృష్ట్యా ఒక పంచవర్ష ప్రణాళికను తయారుచేసి, జీర్ణోద్ధరణ కార్యక్రమానికి ముందు, ఆ తరువాత పరిస్థితులను తెలియజేయు ఒక నివేదికను తయారు చేయించవలసినదిగా మాజీ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శ్రీ పైడి లక్ష్మయ్య సలహా ఇచ్చారు.

గత సోమవారం జరుగవలసిన శ్రీ శైల జీర్ణోద్ధరణ సంఘ సమావేశము కోరుము లేనందున వాయిదా పడినది. సంఘాధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి, సభ్యుడు శ్రీరామానుజస్వామి, దేవస్థానకమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య మాత్రమే హాజరయ్యారు.

శ్రీ పి. రంగారెడ్డి ప్రణాళికల మంత్రిగా ఉన్నప్పుడు, శ్రీ శైల జీర్ణోద్ధరణ సంఘాధ్యక్షులుగా 'ఆంధ్రపత్రిక' ద్వారాను, భక్తుల విరాళముల ద్వారాను రు 10 లక్షలు సేకరించారు. ఇంతవరకు జరిగిన ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమమును చూచి సంతృప్తిని వెల్లడించారు.

జిగోపురం, శ్రీ కృష్ణదేవరాయ గోపురం, గంటా మంటపము, బేవాలయ ప్రాకారం చుట్టూ సీమెంటుబోడ్డు నిర్మాణము వగైరా పనులను అత్యవసరంగా చేయించవలెనని శ్రీ పైడి లక్ష్మయ్య తెల్పారు. (స్వ. వి)

సుకర్ణోపై తుంకు వ్యాఖ్య: సుబాండ్రియో జవాబు

జకర్తా, అక్టోబరు 8: అధ్యక్షుడు సుకర్ణోను పడగొట్టటంకన్నా మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహ్మాన్‌ను కూలద్రోయటం తేలికని తాము భావిస్తున్నట్టు ఇండోనేషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాండ్రియో నిన్న ఇక్కడ వెల్లడి చేశారు.

ఇండోనేషియా ప్రజలు సుకర్ణో ప్రభుత్వాన్ని కూలద్రోయాలని కోరుకుంటున్నట్టు వెలువడిన వార్తలపై వారి వ్యాఖ్యానం చేశారు. మలేసియా సమస్యపై జరిగిన ఉన్నత స్థాయి మంత్రిమండలి సమావేశంలో సాధ్యమైనన్నత్వాత వారి విధంగా అన్నారు.

ఇండోనేషియాను చుట్టుముట్టే తమవిధానాన్ని ఎక్కువ సామర్థ్యంతో అమలుచేయగల నేతకన్నా తుంకు అబ్దుల్ రహ్మాన్‌స్థానంలో మలేసియా ప్రధానిగా నియమించటానికి బ్రిటన్ నిశ్చయించిందని జకర్తా వార్తావత్రిక 'సుర్యా ఇండోనేషియా' నేడు వ్రాసింది. ఇండోనేషియా ప్రజలు త్వరలో అధ్యక్షుని పడగొడుతారని తుంకు అన్నట్టు కూడా వార్తావత్రిక వ్రాసింది.

శ్రీ సుకర్ణో నేడు డా. సుబాండ్రియోను సరిహద్దుప్రాంతాల ఆర్థిక వ్యవహారాలను చక్కబెట్టే అధికారిగా నియమించారు. సెప్టెంబరు 26 నుండి వారి పనికూడా మొదలైనదని ప్రకటన వెలువడింది.

శ్రీ తుంకు స్థానానికి వేరొకని మలేసియా ప్రధానిగా నియమిస్తారనే ఇండోనేషియా ఎత్తివాదాన్ను కౌలాలంపూర్‌లోని బ్రిటిష్ దౌత్య ప్రతినిధివర్గం ఖండించింది.

నాకాథవలి లార్డ్ కారింగ్‌టన్ రేపు క్వాలాలంపూర్‌కు రానున్నారు. వచ్చినవెంటనే వారు సముద్రంలో మలేసియా-ఇండోనేషియా నౌకాదళమధ్య సంఘర్షణలు జరిగే ప్రమాదాన్ని గురించి సంప్రతింపులు ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

'రిజియోల రక్షణకు రాయల్ మలేసియా నిమాణజరం బ్రిటన్‌ను యింతవరకు సహాయాన్ని కోరలేదని క్వాలాలంపూర్‌లో ఒక ప్రభుత్వప్రతినిధి చెప్పారు.

కాళహస్తికి మంత్రి డా॥ చెన్నారెడ్డి రాక

కాళహస్తి, అక్టోబర్ 8: ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక మంత్రి డా. మర్రి చెన్నారెడ్డి శనివారంనాడు గూడూరునుండి ఇక్కడికివచ్చారు. వారివెంట తొట్టంచేడు సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. వి. గోపాలనాయుడు వచ్చారు. రహదారి బంగళావద్ద కాళహస్తి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కె. సి. రామిరెడ్డి, కాటూరు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ సీ పుట్టారెడ్డి, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సర్వరుద్దీన్, చంద్రగిరి రిపబ్లిక్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆఫీసర్. తొట్టంబేడు సమితి బి. డి. ఓ. గార్లు మంత్రికి స్వాగతం చెప్పారు. మంత్రి డా. చెన్నారెడ్డి గ్రామసేవక శిక్షణ శిబిరాన్ని తనిఖీచేశారు. (స్వ. వి.)

రాబర్ట్‌సన్‌పేట, అక్టోబర్ 8 : కోలారు బొగ్గుగనుల ప్రాంతంలో ఆదివారంనాడు కుంభవృష్టి ఫలితంగా ఆకస్మికంగా వరద ఏర్పడి ఒక వంతెన క్రింద ఆశ్రయం తీసుకుంటున్న నలుగురు స్త్రీలలో ముగురు నీటిలో కొట్టుకుపోయారు. వారు మధ్య వయస్సులోని వారు. ఒక స్త్రీ మాత్రం సురక్షితంగా బైటపడింది. తర్వాత పోలీసులకు మరణించిన ముగ్గురి శవాలు దొరికాయి.

మణిపూర్ తొలి బడ్జెట్

ఆర్థికమంత్రి ప్రతిపాదన

ఇంఫాల్, అక్టోబరు 8: పరోక్షపన్నుల దుర్వినియోగమూ, స్వజనులే అయిన నాగవిద్రోహులు విచ్ఛిన్న కార్యకలాపాలూ ఎదుర్కొంటూ దేశసమగ్రతను కాపాడుకొనేందుకు మణిపూర్ ప్రజలు అప్రమత్తంగా, ఐకమత్యంతోవుండాలని మణిపూర్ ఆర్థికమంత్రి ఆధీ ఇకోదాయ్ పోలో నిన్న మణిపూర్ శాసనసభలో ఉద్బోధించారు.

నూతనంగా ఏర్పడిన శాసనసభలో తొలి బడ్జెట్‌ను సమర్పిస్తూ శ్రీ జాయ్‌పోలో ఇట్లా అన్నారు : దేశంలోని ఇతరరాష్ట్రాలతో సమానప్రతిపత్తి తమకూవుండాలని మణిపూర్ ప్రజలు చిరకాలవాంఛ 1963 కేంద్ర పరిపాలిత ప్రాంతాలచట్టంలో వారివాంఛ ఫలించింది ఎన్నుకొన్న శాసనసభ, దానికి బాధ్యతవహించే మంత్రులు ప్రజల యోగక్షేమాలను పరిరక్షించే అవకాశం ఒనగూడింది, మణిపూర్ సంపద సౌభాగ్యాలను సమకూర్చే కూటక శక్తిని ఆరంభించి. తమ మనోరథాలు ఈడేరేటట్లు చేయటానికి ఇప్పుడు మణిపూర్ ప్రజలు ఈ శాసనసభమీదా. ప్రభుత్వంమీదా ఆశలుపెట్టుకొంటున్నారు. ప్రజల మనోరథాలు ఫలించేటట్లు చేయటానికి అందరూ కలిసిమెలిసి కృషిచేయాలి.

కామరాజు పథకం ప్రయోజనం

అతుల్యఘోష్ వివరణ

బొంబాయి, అక్టోబర్ 7: కామరాజు పథకం కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవనం చేయగల ఉదాత్తమైన పథకంఅని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ ఘోష్ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ, అసమానమైన గంభీరతతో అవకాశమిచ్చి, కామరాజు పథకం లక్ష్యాన్ని నమ్ముచేయవద్దని కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు నూతన అధ్యక్షుని ఎన్నికనంగురించి ప్రస్తావించి, కామరాజు పథకంక్రింద మంత్రి పదవులకు రాజీనామాఇచ్చిన కాంగ్రెసు నాయకులలో ఎవరినైనా ఒకరిని ఎన్నుకోవాలని శ్రీ ఘోష్ సూచించారు. ఆఎన్నిక ఏకగ్రీవంగా జరిగేందుకు తాము కృషి చేయగలమనికూడా ఆయన చెప్పారు.

కాంగ్రెసుసంస్థ నానాటికీ బలహీనమవుతోందని వాదించే వారితో తాము ఏకీభవించమనీ, అస్సాం, బీహార్, బెంగాల్ ఒరిస్సా, మణిపూర్‌లో 1952, 1957 సార్వత్రిక ఎన్నికలతోకంటే 1962 ఎన్నికలలో కాంగ్రెసు ఎక్కువ విజయాలు సాధించిందనీ శ్రీ ఘోష్ తెల్పారు. రాజస్థాన్, సౌరాష్ట్రలలో కాంగ్రెసు వాదులు సమైక్యంగా జరిపిన కృషివల్లనే సంస్థానాధీశులకు అనుకూలమైన వర్గాలను అణిచివేయగలిగామన్నారు.

కాంగ్రెసుసంస్థకుఉజ్వలమైనభవిష్యత్తు ఉన్నదని చెబుతూ "రమకు అధికారం అక్కర లేదని శ్రీ ఎస్. కె. పాటిల్ అంటే అన్నారు గాని, నేనుమాత్రం అట్లా అనను. నాకు అధికారం కావాలి. దానిని ప్రజాసేవకే వినియోగించుకుంటాను గాని అక్రమంగా వినియోగించుకోను" అని శ్రీ ఘోష్ అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టుల పలుకుబడి సంగతి ప్రస్తావించి, గత ఎన్నికల అనంతరంనుంచి ఆ పలుకుబడి సన్నగిల్లుతోందని ఆయన తెలియజేశారు.

అంతకుముందు శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రసంగిస్తూ శ్రీ అతుల్య ఘోష్ "దేశంలో వృద్ధిలోకి వస్తున్నవారిలో ఒకరు" అని అభివర్ణించారు. మూడు దశాబ్దాలకు పైగా వివిధ రంగాలలో ఆయన చేసిన దేశసేవను ప్రశంసించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. ఎ భోసలే అధ్యక్షతన ఏర్పాటైన సన్మానసభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎస్. కన్నంవార్‌కూడా హాజరయ్యారు.

ఇళ్లస్థలాల వ్యాపారం

మైసూరు ఉపమంత్రిపై ప్రతిపక్ష సభ్యుని ఆరోపణ: మంత్రి సవాల్

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, అక్టోబరు 9: నగరంలో ఇళ్లస్థలాలను తీసుకొని వాటిని ఇప్పుడు విక్రయిస్తున్నానని ప్రతిపక్ష సభ్యుడుచేసిన ఆరోపణను ఋజువుచేస్తే తాను మంత్రిపదవికి రాజీనామా చేస్తానని, లేని పక్షంలో ఆరోపణచేసిన సభ్యుడు తన సభ్యత్వానికి రాజీనామా యివ్వాలని మైసూరు పట్టుపరిశ్రమశాఖ ఉపమంత్రి శ్రీ దయానంద సాగర్ నిన్న శాసనసభలో సవాల్ చేశారు.

మంత్రివర్గముపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానంపై నిన్న రెండవనాడు చర్చ జరిగిన సందర్భంగా సోషలిస్టు సభ్యుడు శ్రీ ఎస్. గోపాల గౌడ్ చేసిన ఆరోపణపై ఉపమంత్రి పై విధంగా సవాల్‌చేశారు.

తాను చేసిన ఆరోపణ వివరాలను సభముందుంచేందుకు తాను సిద్ధమేనని శ్రీ గోపాల గౌడ చెప్పారు. రెండురోజుల లోగా ఈ ఆరోపణలకు సంబంధించిన వివరాలను తమకు అందజేయమని సభాపతి సభ్యుణ్ణి కోరారు.

ముందు అనుకున్న ప్రకారము చర్చాకాలము 12 గంటలు ముగిసినా, ప్రతిపక్షంవారు చేసిన ఆరోపణలకు మంత్రివర్గమువారు సమాధానము యివ్వటము పూర్తికానందున చర్చ నేటికీ వాయిదా వేయబడినది. నిన్న జరిగిన 7 గంటల చర్చలో 12 మందికిపైగా పాల్గొన్నారు. ముందు ఒప్పుకున్న 12 గంటల కాలము ముగిసింది. గనుక తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టాలనీ, మంత్రివర్గానికి సమాధాన వ్యవధిని పొడిగిస్తే, తమకూ అంతే వ్యవధిని పొడిగించాలని ప్రతిపక్షంవారు వాదించారు. అట్లు చేయనిపక్షంలో తాము సభనుండి నిష్క్రమిస్తామని కూడా స్పష్టంచేశారు.

పరిపాలనను క్షాళన మొదలిడి సాగించాలనీ, లేదేడల ప్రతిపక్షంవారు విధిలేక పెద్ద ఎత్తున ఆందోళన జరుపవలసి వస్తుందని శ్రీ ఎస్. గోపాలగౌడ అన్నారు.

4 గురు మంత్రులు శ్రీ రామకృష్ణ హెగ్డే, శ్రీ ఎం. వి. రామారావు, శ్రీ ఎస్. ఆర్. కాంతి, డా. నాగప్ప ఆళ్వాగార్లు ప్రతిపక్షంవారు చేసిన ఆరోపణలను ఖండిస్తూ, ఈ ఆరోపణలు వాస్తవ విషయాల సాధారంగా జేసుకొని చేసినవి కావనీ, వీటికి ప్రభుత్వము ఇంతకుముందు చాలా సార్లు సమాధానమిచ్చి వున్నదని అన్నారు.

సైనికులకు ఉత్తేజపరిచే హిందీ పుస్తకాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7: సాయుధదళాల నైతిక దారుఢ్యాన్ని ఉన్నత ప్రమాణంలో నిలబెట్టే అనేక రకాల హిందీ పుస్తకాలను జవాన్లు, అధికారులకు పంచిపెట్టాలని సంకల్పిస్తున్నారు.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఈపథకాన్ని తయారుచేసింది. ఈ పుస్తకాలు చవుకధరలో, తేలికగా అర్థమయ్యే భాషలోఉండాలి మంత్రిత్వశాఖ ప్రచురణకర్తలవద్దనుండి నవలలు, కథల పుస్తకాలు, పద్యాలు, పురాణాలు, ప్రాచీనచరిత్ర మున్నగు పుస్తకాలను కొనగోరుతున్నది.

ఐ. యల్. టి. డి. లో పనివారి తగ్గింపు

ముఖ్యమంత్రికి యూనియన్ నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 8 : ఐ. యల్. టి. డి. సర్వర్ల యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. యల్. నరసింహం, జె. సత్యనారాయణ నేడు ముఖ్యమంత్రిని కలుసుకొని పై కంపెనీలో డిపోలను మూసివేయడం, పనివారి తగ్గింపుగూర్చి ఒక విజ్ఞప్తి సమర్పించారు.

దాదాపు 8 వేలమందికి పని లభిస్తున్న 8 డిపోలను మూసివేయనున్నట్లు నోటీసులు ఇచ్చారనీ అంతేగాక పారిశ్రామిక శాంతితీర్మానమునకు విరుద్ధముగా 700 మంది గుమాస్తాలను తీసివేస్తామని బెదిరిస్తున్నారనీ మధ్యవర్తి పరిష్కారములకు యజమానులు నిరాకరించారని తెలియజేశారు. ఈ వ్యవహారంలో కల్పించుకొని పెద్దపెట్టున తగ్గింపు జరుగకుండా చూడవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

సాన్‌జోస్, కోస్టారికా, అక్టోబరు 7 : గత గురువారంనాడు హోండూరాస్‌లో సైనిక పరుగుబాటు తదనంతరం జరిగిన పోరాటంలో 300 మందికిపైగా మరణించారని పదవీచ్యుతుడైన కోస్టారికాకు పారిపోయివచ్చిన అధ్యక్షుడు రమాన్ విల్లెడా మోరల్స్ నేడు వెల్లడిచేశారు. పోరాటం సైన్యం, పోలీసుస్థితం మధ్య జరిగింది.

పనుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క ఆశ్చర్యకరమైన ఫలితాలు

అయాచితమైన యోగ్యతా పత్రముల వల్ల ఋజువైనవి*

*ఈ యోగ్యతా పత్రములను జాన్‌సన్ అండ్ జాన్‌సన్ లిమిటెడ్‌వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

నాకు వ్యక్తిత్వ కలిగినప్పటినుంచీ ఫోర్‌హన్స్ వాడుచున్నాను. క్షమించాలి, నిజంగా. నిత్యం దానిని వాడుచున్నా నా తలిదండ్రులనుంచి ఏర్పాటైన సుగుణాన్ని మంచి దివ్యమైన సుగుణాన్ని తెలుసుకున్నాను. పెరగుచుండే నా పళ్లను కనపరచుట నాకెంతో సరదా ఈ ఫలితం ముఖ్యంగా ఫోర్‌హన్స్‌ను విడువ కుండా నిరంతరం వాడుచుండుట వల్ల కలిగినదే అని నొక్కి వక్కాణించ గలను.

జె ఎమ్. కలకత్తా

మీ పోర్‌హన్స్ టూత్‌పేస్టునువాడుట వల్ల ఘోరమైన పనుచిగుళ్లబాధా విముక